ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
నిర్మల్
20
శుక్రవారం 4 ఆగస్టు 2017



సామూహిక గురువారం

ఏకాదశి వ్రతం

శ్రావణ గురువారం సామూహిక ఏకాదశి వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఖానాపూర్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వ్రతం శుక్రవారం కార్యక్రమాలతో ముగుస్తుందని పండితులు తెలిపారు.



కన్యకా పరమేశ్వరీ ఆలయంలో వ్రతం చేస్తున్న మహిళలు

- వివరాలు 4వ పేజీలో..

8 ప్రతిపాదనలకు 'బ్రేక్'...!







- భీమన్న గుట్టపై నిర్మాణాల నిలిపివేత...?
- విమర్శలు , ఆందోళనలు, వాస్తు దోషాలే కారణం
- జారీ అయిన మౌఖిక ఆదేశాలు
- కొద్ది రోజుల్లో వెలువడనున్న అధికారిక ఉత్తర్వులు
- ప్రత్యామ్నాయ స్థలాల అన్వేషణలో యంత్రాంగం...
- వాయిదా పద్ద టెండర్ అగ్రిమెంట్
- నిజమైన ' ఆంధ్రజ్యోతి ' కథనాలు...



గత కొద్ది రోజుల నుంచి తీవ్రమైన రాజకీయ దుమారం రేపుతూ ప్రతిపక్షాలకు అధికార పక్షంపై విమర్శనాస్త్రంగా మారిన సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణానికి బ్రేక్ పడినట్లు విశ్వసనీయ సమాచారం. చారిత్రాక భీమన్న గుట్టపై కలెక్టరేట్ భవనాలు నిర్మించ తలపెట్టిన ప్రాంతం వాస్తు ప్రకారం దోషంగా ఉండడం, ఈ ప్రాంతం నిర్మల్ పట్టణానికి దూరంగా ఉండడంతో పాటు పట్టణ నడి బొడ్డున భవనాలు, ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉండడం లాంటి అంశాలన్ని ఈ ' బ్రేక్'కు ప్రధాన కారణమయ్యాయంటున్నారు. దీనికి తోడు స్థానిక ముదిరాజ్ కులస్థులు, కాంగ్రెస్, బీజేపీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నందువల్ల ప్రభుత్వం పనుల నిలుపుదలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

ఆంధ్రజ్యోతి, నిర్మల్

దొంగల దాడిలో భైంసా ఎంపీపీ భర్తకు

తీవ్ర గాయాలు



నంగి రాజేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, డీఏస్పీ అందే రాములు

- ఊరి బయట కల్వర్టు వద్ద కూర్చుని ఉండగా దొంగల దాడి
- ప్రతిఘటించగా కత్తితో గాయం చేసిన దుండగులు

3

చంద్రగ్రహణం సందర్భంగా

7న బాసర ఆలయం మూసివేత

9

నేడు వరలక్ష్మీ వ్రతం

4



భూసేకరణ నోటిఫికేషన్లు త్వరగా జారీ చేసి

రైతులకు డబ్బులు చెల్లించాలి

- కాళేశ్వరం ప్రాజెక్టు 27,28 ప్యాకేజీ , సదర్మాట్ బ్యారేజీ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ నోటిఫికేషన్లను వెంటనే జారీ చేయాలి
- రైతులకు డబ్బులు వీలైనంత తొందరగా చెల్లించాలి
- ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తీసుకున్న నిర్ణయాలు రైతులకు మంచి భవిష్యత్తును ఇస్తాయి
- కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ప్యాకేజీ, సదర్మాట్ ప్రాజెక్టుల భూసేకరణ , మిషన్ భగీరథ, హరితహారంపై జిల్లా సమీక్ష సమావేశం
- రాష్ట్ర గృహనిర్మాణ, దేవాదాయ, న్యాయ శాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశం

8



మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

ఇంటర్వ్యూ

జిల్లాను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

- జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్



శ్రీరాంపూర్: మంచిర్యాల జిల్లాను స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఓడీఎఫ్ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఆగస్టు 15నాటికి జిల్లాలోని 35 గ్రామపంచాయతీలను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు పని చేస్తున్నాం.

ప్ర: జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని గ్రామాలు ఓడీఎఫ్‌గా మారాయి?

జ: జిల్లాలో ఇప్పటివరకు 9 గ్రామపంచాయతీల్లో ఓడీఎఫ్‌గా వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశాం. కన్నెపల్లి, అంగ్రాజ్‌పల్లి, తిమ్మాపూర్, కిష్టంపేట్, గురిజాల, మొర్రిగూడెం, వేంపల్లి గ్రామాలు ఓడీఎఫ్‌గా మారాయి. ఈనెల 15నాటికి 35 గ్రామపంచాయతీల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి ఓడీఎఫ్‌గా మారనున్నాయి.

ప్ర: మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రజల సహకారం ఎలా ఉంది?

జ: ఇప్పటికే జిల్లాలో 23శాతం మరుగుదొడ్ల నిర్మాణం ఉండగా, ప్రస్తుతం 50శాతం దాటింది. బహిరంగ మల, మూత్రవిసర్జన రహితంగా(ఓడీఎఫ్)మార్చేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామాల్లోని కార్యదర్శులు, ఐకేపీ, ఉపాధిహామీ తదితర విభాగాల అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారు.

ప్ర: మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహకారం ఎలా ఉంది?

జ: స్వచ్ఛభారత్ మిషన్ నుంచి పూర్తిస్థాయి నిధులు అందుతున్నాయి. లబ్ధిదారునికి రూ.12వేలు మంజూరవుతున్నాయి. మరుగుదొడ్డి నిర్మాణం ప్రారంభించగానే బేస్‌మెంట్ లెవల్ దాటాక రంగులు వేయగానే ఫొటోతో ఆన్‌లైన్‌లో ఎస్‌బీఎం, డీఆర్‌డీఏ, ఎంపీడీఓ అధికారులకు పంపిస్తే వెంటనే స్వచ్ఛభారత్ మిషన్ నుంచి రూ.6 వేలు వస్తున్నాయి. నిర్మాణం పూర్తి కాగానే మరో 6వేల రూపాయలు లబ్ధిదారుని వ్యక్తిగత ఖాతాలో కానీ, విలేజ్ లెవల్ కమిటీ ఎకౌంట్‌లో జమ అవుతాయి.

ప్ర: సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామపంచాయతీకి స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చాం. సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఓవర్‌హెడ్ ట్యాంకులను క్లీన్ చేయడం, తాగునీటిని క్లోరినేషన్ చేయడం, డ్రైనేజీలు శుభ్రం చేయడం, చెత్తచెదారం తొలగించి గ్రామ పొలిమేరలకు తరలించడం, దోమల మందు పిచికారి చేయడం, మరుగుదొడ్ల శుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: హరితహారం కార్యక్రమం ఎలా సాగుతోంది. మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ: జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించే విధంగా టార్గెట్లు నిర్ణయించాం. అటవీ శాఖ నుంచి మొక్కలు తెప్పించి ఎవిన్యూ ప్లాంటేషన్లు, హోంసెట్ ప్లాంట్లు నాటుతున్నాం. ఎన్ని మొక్కలు నాటుతున్నామనేది రిజిస్టర్లు మెయింటనెన్స్ చేస్తున్నాం. హరిత రక్షణ కమిటీలు సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామకార్యదర్శి కన్వీనర్‌గా, ఈజీఎస్, ఐకేపీ సీసీలు సభ్యులుగా నియమించి మొక్కలు నాటడమే కాకుండా రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

వరాలిచ్చే వరలక్ష్మి

● నేడు వరలక్ష్మీవ్రతం

● ఇంటింటా ఆధ్యాత్మిక వాతావరణం



నస్పూర్/మందమర్రి రూరల్/దండేపల్లి: శ్రావణమాసంలో శుక్ల పక్ష పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేయడం ఆనవాయితీ. శ్రీవిరవాహిని, లోకమాత, శంఖ చక్ర గదల్ని ధరించే మహాలక్ష్మీ దేవిని అష్టైశ్వర్య ప్రదాయినిగా చెబుతారు. శ్రీహరికి ఇష్టమైన శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని ఆచరిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని మహిళల విశ్వాసం. అందుకే నేడు వరలక్ష్మీ వ్రతం ఆచరించనుండగా, ఇంటింటా పండుగ వాతావరణం నెలకొననుంది.

ఇదీ వరలక్ష్మి కథ..

పురాణాల ప్రకారం, సూత మహాముని శౌనకుడు, మహర్షులను చూసి ఇలా చెప్పాడు. కైలాస పర్వతంపై శివుడు సింహాసనంపై కూర్చుని ఉండగా పార్వతీదేవి అక్కడికి వచ్చి 'దేవా..!! లోకంలో మహిళలకు ఏ వ్రతం చేస్తే సకల సౌభాగ్యాలు, పుత్రపౌత్రాదులను పొందుతారు?' అని అడుగగా, పరమేశ్వరుడు వ్రతం గురించి ఇలా సెలవిచ్చాడు. 'స్త్రీలకు పుత్రపౌత్రాది సంపదలనిచ్చే వ్రతం ఒకటి ఉంది. దాని పేరు వరలక్ష్మీ వ్రతం. ఆ వ్రతాన్ని శ్రావణమాసంలో శుక్లపక్షం పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం చేయాల్సి ఉంటుంది. పార్వతీదేవి, 'నాథా ఆ వరలక్ష్మీ వ్రతం ఎలా చేయాలి? ఏ దేవతను పూజించాలి? దీనిని ఇదివరకు ఏవరైనా చేశారా?' అని అడుగుతుంది. అప్పుడు శివుడు ఇలా చెప్పనారంభిస్తాడు. 'పూర్వం మగధ దేశంలో కుండీన మనే ఒక పట్టణం ఉండేది. అక్కడ చారుమతి అనే బ్రాహ్మణ మహిళ ఉండేది. ఆమె తన పతినే ప్రత్యక్షదైవంగా భావించి తెల్లవారుజామున లేచి స్నానం చేసి పతి దేవున్ని పువ్వులతో కొలిచి తర్వాత అత్తమామలకు సేవలు చేసేది. ఇంటిపనులను ఓర్పుగా, నేర్పుగా చక్కబెట్టేది. ఆమెపై మహాలక్ష్మి అనుగ్రహం కలిగింది. ఒక రోజున ఆ మహా ఇల్లాలికి కలలో మహాలక్ష్మి ప్రత్యక్షమై, శ్రావణ మాసంలో శుక్లపక్ష పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం నన్ను పూజిస్తే కోరిన వరాలు ప్రసాదిస్తానని చెప్పింది. దీంతో చారుమతి ఆ రోజున చుట్టుపక్కల స్త్రీలను పిలిచి, తన ఇంట్లో వ్రతం ఆచరించడంతో వరలక్ష్మి కటాక్షం కలిగిందంటూ ముగిస్తాడు.

అష్ట లక్ష్మీదేవిల గురించి ..

● ధనాన్ని ప్రసాదించే ధనలక్ష్మి

● లౌకిక ఆధ్యాత్మిక విద్య, జ్ఞానాన్ని ప్రసాదించే విద్యాలక్ష్మి

● పాడిపంటలను ప్రసాదించే ధాన్యలక్ష్మి..

● సహనం, ఓర్పు, సహసం, కార్యదీక్ష, ధీరత్వాన్ని ప్రసాదించే ధైర్యలక్ష్మి

● సకల కార్య విద్య విజయాలను ప్రసాదించే విజయలక్ష్మి

● సత్సంతానాన్ని ప్రసాదించే సంతానలక్ష్మి

● పాలకులకు శౌర్యాన్ని పరాక్రమాన్ని ప్రసాదించే వీరలక్ష్మి

● రాజయోగం, అధికారం, రాచరిక వైభవాలను ప్రసాదించే గజలక్ష్మి

వరలక్ష్మీ వ్రత విధానం..

మహిళలు వేకువజామున నిద్రలేచి ఇల్లు, వాకిలి కడిగి ముగ్గులు పెట్టుకోవాలి. గుమ్మాలను మంగళతోరణాలతో అలంకరించుకోవాలి. గడపలకు పసుపురాసి కుంకుమబొట్టు పెట్టుకోవాలి. ఇంట్లో తూర్పుదిక్కున మండపం ఏర్పరచుకోవాలి. మండపంలో వెనుకవైపు లక్ష్మీదేవి అమ్మవారి చిత్రపటాన్ని లేదా యథాశక్తి స్వర్ణ, రజత, మరేదేని లోహంతో చేసిన విగ్రహాన్ని ఉంచాలి. తొలుత పసుపుతో చేసిన గణపతిని పూజించి, కలశంలోనికి దేవిని ఆవాహనంచేసి షోడోశోపచారాలు సమర్పించాలి. పంచామృతాలతో అమ్మవారి ప్రతిమను అభిషేకించాలి.. అన్ని ఉపచారాలతో పూజ పూర్తిచేసి రమ్యమైన హారతులతో ప్రార్థన చేయాలి. కొన్నిప్రాంతాల్లో వంశాచారం ప్రకారం, బంగారుబిల్ల (కాసు)పై లక్ష్మీదేవి ఆకారాన్ని ముద్ర వేయించి పూజిస్తారు. సంవత్సరానికి ఒకటి చొప్పున ఏర్పడిన ఈ కాసులను పేర్చి మెడలో ధరిస్తారు. తర్వాత అథాంగ పూజ, తర్వాత లక్ష్మీ అష్టోత్తర శతనామ పూజతో నామాలు చదివి ధూప, దీప, నైవేద్యాలు, తాంబులం సమర్పించి, కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇవ్వాలి. తోరగ్రంధి పూజచేసి తోర బంధన మంత్రం పఠిస్తూ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకోవాలి. పిండివంటలు, పండ్లు మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి చివరిగా ఇరుగుపొరుగు ముత్తయి దువలను ఆహ్వానించి ఫలపుష్పాలు,పసుపుకుంకుమలతో వాయినాన్ని వాయనదాన మంత్రం పఠిస్తూ తాంబూలాలందించాలి.

వ్రతం చేస్తే సకల సౌభాగ్యాలు



- స్వాతి, నస్పూర్ కాలనీ

శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతానికి ఎంతో విశిష్టత ఉంటుంది. ఆరోజు ఇంటిని, పరిసరాలను శుభ్రంగా తయారుచేసి, దేవిని పూజిస్తాం. వరలక్ష్మిని పూజించడం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

ఏటా వరలక్ష్మీ వ్రతం చేస్తాను



- ప్రియ

ఏటా శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తాను. ఈ వ్రతం చేయడం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయి. ఇంటిల్లిపాదీ ఆయురారోగ్యాలతో ఉంటారు. అమ్మవారి కరుణాకటాక్షాలు లభించి మేలు జరుగుతుంది.

మహిళలకు కొంగుబంగారం



- మౌనిక, నస్పూర్ కాలనీ

శ్రావణ మాసంలో మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీదేవిని పూజిస్తారు. వరలక్ష్మీదేవి మహిళల పాలిట కొంగు బంగారం. ఇళ్లను అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు జరుపుతాం. ముత్తయిదువలను పిలిచి వాయనం ఇస్తాం. భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తాం.

మహిళలు తప్పనిసరిగా చేయాలి



- రమాదేవి

శ్రావణ మాసంలో మహిళలందరూ తప్పనిసరిగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. తద్వారా భార్యాభర్తల మధ్య అనుబంధం పెరుగుతుంది. ఇంటిల్లిపాదీ సుఖసంతోషాలతో ఉంటారు. అమ్మవారి అనుగ్రహంతో అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. కుటుంబం సుఖసంతోషాలతో విలసిల్లుతుంది.

ఆధ్యాత్మికం


రెండో శ్రావణ శుక్రవారం విశిష్టతగలది..

- రాజేంద్రశర్మ, ఆలయ పూజారి

మంచిర్యాల టౌన్ : శ్రావణ మాసంలో రెండో శుక్రవారం అత్యంత విశిష్టతగలది. ఈనెల 4న రెండో శుక్రవారం మహిళలకు ఎంతో ముఖ్యమైనది. పౌర్ణమి కంటే ముందు వచ్చే శుక్రవారం రోజున ముత్తైదువలు, మహిళలు సంప్రదాయ దుస్తులు ఎరుపు, పసుపు, ఆకు పచ్చ రంగుల్లో ధరించి లక్ష్మీదేవిని పూజించాలి. తలలో తెల్లని



పూలు పెట్టుకుంటే మరీ మంచిది. పూజలో భాగంగా పాయసం, చక్కర పొంగలి, శెనిగలు నైవేద్యంగా అమ్మవారికి సమర్పించి పూజిస్తే సకల సౌభాగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలగడంతోపాటు గృహాల్లో ప్రశాంతత లభిస్తుంది. దరిద్రదేవి దూరమై లక్ష్మీదేవి తాండవిస్తుంది. ఆ రోజు మహిళలు దేవాలయాలను సందర్శిస్తే అ మ్మవారి కృపాకటాక్షాలు పొందగలుగుతారు. మహిళలు కుంకుమ పూజలు చేసుకోవడం వల్ల దాంపత్యంలో కలహాలు పోయి సుఖజీవనం ప్రాప్తిస్తుంది. ఆర్థిక ఇబ్బందులు దరిచేరవు. సంసార జీవితం సుఖసంతోషాలతో విరాజిల్లుతుంది.



Employee Voice

ఉద్యోగ వాయిస్

ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలి

-కె.శ్రీనివాస్, పీఆర్టీయూ మండల కార్యదర్శి, రెబ్బెన



రెబ్బెన : ఏకీకృత సర్వీస్‌రూల్స్ సఫలీకృతమైనందున ప్రభుత్వం ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన జీవోలు రూపకల్పన చేసి అన్ని క్యాడర్ల, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలి. సీపీఎస్ విధానం వలన ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోవడం, పదవీవిరమణ అనంతరం సాంఘిక భద్రతను కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటివరకు సర్వీస్‌లో ఉంటూ మృతిచెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే డీఎస్సీ నిర్వహించి భర్తీ చేయాలి. పీఆర్సీలో అత్యంత కీలకమైనది ఫిట్‌మెంట్. కనుక ఫిట్‌మెంట్‌ను ఎంత ఎక్కువగా రాబట్టగలిగితే సర్వీసులో ఉన్న ఉద్యోగులకు మూలవేతనంలో అంత పెరుగుదల ఉంటుంది. ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుంది.

దొంగల దాడిలో ఎంపీపీ భర్తకు తీవ్ర గాయాలు

భైంసా: నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మహాగాం గ్రామ సమీపంలో బుధవారం రాత్రి దొంగల దాడిలో భైంసా ఎంపీపీ భర్త నంగి రాజేష్ (39) తీవ్ర గాయాలయ్యాయని రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం.. బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో మహాగాం గ్రామానికి చెందిన భైంసా ఎంపీపీ నంగి వనిత భర్త నంగి రాజేష్ తన మిత్రుడు రాజపు విశ్వనాథ్‌తో కలిసి గ్రామ శివారు ప్రాంతంలోని కల్వర్టు వద్ద మాట్లాడుకుంటున్నారు. ఈ సమయంలో భైంసా నుంచి మహాగాం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు నంగి రాజేష్, రాజపు విశ్వనాథ్‌పై నగదు, సెల్‌ఫోన్లు ఇవ్వాలంటూ దాడికి పాల్పడ్డారు. ఇందుకు నిరాకరించిన నంగి రాజేష్‌పై దొంగలు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయాపరిచారు. అతను ధరించిన బంగారు చైను, రూ.10,500 నగదుతో పాటు రెండు సెల్‌ఫోన్లను లాక్కున్నారు. అప్పటికే వారి దాడి నుంచి తప్పించుకొని గ్రామస్థులకు సంబంధిత విషయం తెలిపాడు. గ్రామస్థులు ఘటనా స్థలానికి చేరుకునేలోపే దొంగలు అక్కడి నుంచి పారిపోయారు. విశ్వనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా భైంసా రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.


రాజేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ఎమ్మెల్యే పరామర్శ..

దొంగల దాడిలో తీవ్ర గాయపడి చికిత్స పొందిన ఎంపీపీ భర్త నంగి రాజేష్‌ను ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు. భైంసా డీఎస్పీ అందే రాములు, రూరల్ సీఐ వినోద్ కుమార్‌లు ఏరియా ఆసుపత్రిలో బాధితుడు నంగి రాజేష్‌ను కలిసి ఘటనకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

దేగాంలో విజృంభించిన దొంగలు

భైంసారూరల్: నిర్మల్‌జిల్లా భైంసా మండలంలోని దేగాంలో బుధవారం రాత్రి మూడు చోట్ల దొంగతనాలు చోటు చేసుకున్నాయి. మరో రెండు చోట్ల విఫలమైనట్లు సమాచారం. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామంలోని రాహదారి తమ ఇంటి ముందు నిద్రిస్తున్న మహిళ ప్రమీల మెడలో నుంచి 24 గ్రాముల బంగారుల గొలుసును దొంగలు కత్తిరించారు. ఈ క్రమంలో ప్రమీలకు మెలకువ వచ్చి అరవడంతో దొంగలు పారిపోయారు. సుమారు 1.30 గంటలకు జరిగిన ఈ సంఘటన సమాచారాన్ని స్థానికులు పోలీసులకు అందించారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకుని దొంగల కోసం గాలించారు. అయితే 3 గంటల ప్రాంతంలో దొంగలు సబ్‌స్టేషన్‌లో దొంగతనానికి పాల్పడి నగదు రూ. 1,500 ఎత్తుకెళ్లి వస్తువులను చిందరవందరగా పడేశారు. సబ్‌స్టేషన్ పక్కను మల్లేష్, ఇంట్లో దొంగతానికి పాల్పడి బీరువాను ధ్వసం చేశారు. అందులోని రూ. 42 వేలు, 12 గ్రాములు వెండి కాళ్ల పట్టీలు, పది గ్రాముల బంగారు వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ మేరకు బాదితుల ఫిర్యాదుతో రూరల్ ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భయాందోళనలో ప్రజలు..

బుధవారం రాత్రి మహాగంలో దారి దోపిడీ , దేగాంలో దొంగతనాలు వార్త క్షణాల్లో అదే రాత్రి మండలం మొత్తం వ్యాపించింది. దీంతో ఆయా గ్రామాల ప్రజల తీవ్ర భయందోళనలకు గురవుతున్నారు. దొంగలు మహారాష్ట్రకు చెందిన వారని పోలీసులు అనుమానిస్తున్నారు. వీరు కొన్ని ముఠాలుగా విడిపోయి దొంగతనాలను పాల్లడుతున్నట్లు పోలీసులు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాలు లేక కరువు ఛాయలు అలుముకున్న నేపథ్యంలో దొంగతనాలు, దోపిడీలు ఎక్కువగా జరిగే జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తునారు. ఈ నేపథ్యంలో పోలీసుల గ్రామాల్లో గస్తీ నిర్వహించాలని పలు వురు కోరుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై చంద్రశేఖర్

ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇంటిని తెరిచిఉంచి బయట పడుకోవడం ప్రమాదకరం. గ్రామాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తే సమాచారం అందించాలి. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దొంగలు త్వరలోనే పట్టుకుంటాం. రాత్రి వేళల్లో గస్తీని నిర్వహిస్తాం.

కేజ్‌వీల్ ట్రాక్టర్ ఢీ.. ఐదుగురికి గాయాలు


గాయాపడ్డ సావిత్రిబాయి, దేవుపాల, నీలాబాయి, శంకర్

ముథోల్ : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని చించాల గ్రామ శివారుల గురువారం మధ్యాహ్నం కేజ్‌వీల్ ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా.. ఇందులో ఇద్దరు మహిళలు, ట్రాక్టర్ పక్కన ఉన్న బావిలో పడ్డారు. వివరాల్లోకి వెళ్తే దత్తు అనే రైతు వరి నాటేందుకు కూలీలను, ట్రాక్టర్‌ను తెప్పించాడు. అయితే మధ్యాహ్న సమయంలో పొలం గట్టు పక్కన సావిత్రి, కూలీలు దేవుపాల నీలాబాయి. లతలు భోజనం చేస్తున్నారు. అప్పుడే పొలంలో ట్రాక్టర్‌ను ఆపి డ్రైవర్ పక్క చెనులోకి వెళ్లాడు. పొలం పనుల కోసం కూలీకి వచ్చిన శంకర్ అనే వ్యక్తి ఆకస్మికంగా ట్రాక్టర్‌ను నడిపేందుకు ప్రయత్నించాడు. దీంతో భోజనం చేస్తున్న కూలీల వైపు ట్రాక్టర్ దూసుకుచ్చింది. దీంతో ట్రాక్టర్ నలుగురిని ఢీకొట్టింది. ఈ ఘటనలో దేవుపాల లత, ట్రాక్టర్ నడిపిన శంకర్ ట్రాక్టర్‌తో సహా పక్కనే ఉన్న బావిలో పడ్డారు. మరో ఇద్దరు మహిళలు పొలం గట్లపై గాయాల పాలై పడిపోయారు. దీన్ని గమనించిన రైతుల, కూలీలు చుట్టుపక్కల వారు వెంటనే అక్కడికి చేరుకుని బావిలో పడ్డ వారిని తాళ్ల సహాయంతో బయటకు తీశారు. వీరిని 108లో చికిత్స నిమిత్తం భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే బావిలో నీళ్ల లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న ముథోల్ ఎస్సై శ్రీనివాస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి నుంచి వివరాలు అడిగి తెలుకున్నారు.

అక్రమంగా తరలిస్తున్న దేశీదారు పట్టివేత

ఆదిలాబాద్‌టౌన్: మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్ మండలంలోని భీంసారి గ్రామానికి తరలిస్తున్న దేశీదారును గురువారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ముదస్తు సమాచారం మేరకు మాటు వేసిన ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో తాంసి మండలంలోని గోట్కూరి గ్రామం వద్ద దేశీదారును అక్రమంగా తరలిస్తున్న భీంసారి గ్రామానికి చెందిన సిరికురి జనార్ధన్‌ను అరెస్టు చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని స్థానిక ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితునితో పాటు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనం దేశీదారు బాటిళ్లను ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అక్రమంగా తరలిస్తున్న దేశీదారును పట్టుకొని వాటి విక్రయాలను నిర్మూలిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే జనార్ధన్ అక్రమంగా తరలిస్తున్న 294 దేశీదారు బాటిళ్లను (6బాక్సులు) స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు నిందితని పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. అదే విధంగా స్వాధీనం చేసుకున్న దేశీదారు బాటిళ్ల విలువ రూ.15వేలు, ద్వీచక్ర వాహన విలువ రూ.20వేలు ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో హెడ్ కానిస్టేబుళ్లు ఇంతియాజ్, రషీద్‌ఖాన్, సిబ్బంది మహమ్మద్ జమీర్, కృష్ణారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న దేశీదారు, అరెస్టైన నిందితుడితో పోలీసులు

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

కడెం : నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లక్ష్మీపూర్ అటవీ ప్రాంతం నుంచి సైకిల్‌పై అక్రమంగా తరలిస్తున్న కలప దుంగలను అటవీ శాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. పాండ్వపూర్ గ్రామానికి చెందిన దానవెళ్ళి చిన్న రాజన్న, చిక్రం రవిలు సైకిళ్ళపై కలప దుంగలు తరలిస్తుండగా సమాచారం మేరకు దాడి చేసి పట్టుకొని సైకిళ్ళను, కలప దుంగలను కడెం రేంజ్‌కు తరలించారు. పట్టుకున్న కలప విలువ దాదాపు రూ. 10వేల వరకు ఉంటుందని ఎఫ్ఆర్‌వో తెలిపారు.

మట్కా శిబిరంపై పోలీసుల దాడులు


మట్కా నిర్వాహకులను చూపుతున్న పోలీసులు

బేల: ఆదిలాబాద్ జిల్లా మండలంలోని దేహెరావ్ గ్రామ శివారులో కొనసాగుతున్న మట్కా శిబిరంపై పోలీసులు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై కోలా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు గురువారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వివరాలు వెల్లడించారు. దేహెగావ్ గ్రామానికి చెందిన ఎండీ అఖిల్, బేల గ్రామానికి చెందిన లంగిరె నారాయణ, బుధవారం రాత్రి దేహెరావ్‌లో మట్కా నిర్వహిస్తున్నారని సమాచారం అందిందని ఎస్సై తెలిపారు. ఈ మేరకు దాడి చేసి వారి వద్ద నుంచి రూ. 13,700 నగదు, ఒక సెల్‌ఫోన్, మట్కా చిట్టిలు, స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా మట్కా నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

బజార్‌హత్నూర్: ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని భూతాయి(కె) గ్రామపంచాయతీ పరిధిలోని మాన్కపూర్ గ్రామానికి చెందిన యువ రైతు బాంద్రే అమర్‌సింగ్(20) అప్పుల బాధతో బుధవారం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బాంద్రే తులసిరాం, సైనాబాయిల రెండో కుమారుడు బాంద్రే అమర్‌సింగ్ బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో తన చేనులో పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. ఇది గమనించి వెంటనే ఎడ్లబండిపై 8 కిలోమీటర్ల దూరంలోని భూతాయి తాండాకు అక్కడ నుంచి ఇచ్చోడ వరకు ప్రైవేటు వాహనంలో అక్కడి నుంచి 108 లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తీసుకవెళ్లేసారికి మృతి చెందాడు. తనకున్న 2 ఎకరాలతో పాటు 8 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడని, 4 ఎకరాల్లో ప్రత్తి, 4 ఎకరాల్లో సోయా పంట వేశాడని తెలిపారు. గత సంవత్సరం సోదరి పెళ్లికి చేసిన అప్పులతో పాటుగా వ్యవసాయ పెట్టుబడికి చేసిన అప్పులు పెరిగిపోయి ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మా గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉంటే అమర్‌సింగ్ బతికేవాడని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

ప్రజాస్వామ్యంపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలి: డీఈవో

నిర్మల్‌టౌన్: ప్రజాస్వామ్యంపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాధికారి ప్రణీత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విజయ హైస్కూల్‌లో ఈ ఏడాది క్లాస్ లీడర్ల ఎన్నికను ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. విద్యార్థులకు బ్యాడ్జీలను డీఈవో అందించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

'లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలి'



లక్ష్యసాధన దిశా నిర్దేశంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నిర్మల్‌టౌన్: విద్యార్థుల లక్ష్యసాధన, దిశా నిర్దేశం అనే అంశంపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్ శివ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన టీఎస్‌కేసీలో భాగంగా నడపబడుతున్న వీఎన్‌డీపీ డీఐఎస్‌హెచ్‌వో ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష్య సాధనకు దిశా నిర్దేశం చేసుకోవాలని రిసోర్స్ పర్సన్ స్వదేశ్ అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్ శివ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణలో ఎంపిక చేయబడిన 50 కళాశాలల్లో నిర్మల్ ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌కెసీ కో ఆర్డినేటర్ జాకీర్ హుస్సేన్, యుఎన్‌డీపీ డీఐఎస్‌హెచ్‌వో కో ఆర్డినేటర్ సరస్వతీ, సుధాకర్, శోభన, మారిన్, నహీద్, ఆఫ్రీన్, శ్రీనివాస్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ



మాట్లాడుతున్న సీఐ జాన్ దివాకర్


నిర్మల్‌టౌన్: సహ విద్యార్థినులను ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ జాన్ దివాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన షీ టీంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జాన్ దివాకర్ మాట్లాడుతూ కళాశాలల్లో విద్యార్థులు స్నేహపూర్వకంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఆకతాయిలు ఆడ పిల్లలను వేధించినట్లు కనిపిస్తే షీ టీంలకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

'లైసెన్స్‌డ్ టెక్నికల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి'

నిర్మల్‌కల్చరల్: జిల్లాలోని నగర పాలక సంస్థలో పని చేస్తున్న లైసెన్సుడు టెక్నికల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థుల సంఘం చెందిన సర్వేయర్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందించారు. బిల్డింగ్ నిర్మాణం బాధ్యత, నాణ్యత లోపాలు, ఎల్‌టీపీలకు బాధ్యులుగా చేయరాదని, బిల్డింగ్ పర్మిషన్‌కు సంబంధించిన అనుమతి పత్రంలో సంతకం ముద్రలతో జారీ చేయాలని వారు కోరారు. నిర్మల్ జిల్లాకు చెందిన వి. నర్సయ్య, ఆర్‌జె సింగ్, సిహెచ్ రవి, గణేష్ గుప్తా, తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

జాడలేని శుద్ధనీటి పథకం

దిలావర్‌పూర్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి ప్రభుత్వం జలమణి పథకానికి గతంలో శ్రీకారం చుట్టింది. ఆ బాధ్యతలను ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు అప్పగించింది. అధికారులు అలసత్వం, గుత్తేదారుల నిర్లక్ష్యం వల్ల పథకం నీరుగారిపోతోంది. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు రూ. 80వేలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ. 60వేలు చొప్పున ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. పనుల పర్యవేక్షణ బాధ్యతను నెత్తిన పెట్టుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ పనులను గుత్తేదారులకు అప్పగించి చేతులు దులుపుకుంది. గుత్తేదారులు పాఠశాలల్లో కొన్ని శుద్ధ జల పరికరాలను అమర్చి అడ్రస్ లేకుండా పోయారు. ఆరు సంవత్సరం గడుస్తున్నా జలమణి శుద్ధజలం విద్యార్థులకు అందని ద్రాక్షగానే మిగిలింది. మధ్యాహ్న భోజనం సమయంలో విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. విద్యాశాఖ కారులు సైతం జలమణి తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. జలమణి పథకంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు విద్యాశాఖకు సమాచారం ఇవ్వకపోవడం, గుత్తేదారు ఎవరో, ఎక్కడి నుంచి వచ్చారో తెలియకపోవడంతో ఉపాధ్యాయులు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఐదు సంవత్సరాలు గడిచిపోతున్నప్పటికీ శుద్ధజలం చుక్క నీరు అందడం లేదు. దీంతో పరికరాలన్నీ పాడైపోతున్నాయి. మూలన పడి ఉన్న సామగ్రి అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎత్తి చూపుతున్నాయి. నిధులు వృథా కావడంతో పాటు విద్యార్థులకు తాగు నీటికి ఇబ్బంది తప్పడం లేదు. అధికారులు స్పందించి జలమణి పథకంపై సమగ్ర విచారణ చేసి పథకం అమలు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాలలో అమర్చిన శుద్ధజలం పరికరం

పరికరాలను అమర్చి పత్తా లేకుండా పోయారు

- నంద ముత్యం, ఎస్ఎంసీ చైర్మన్, దిలావర్‌పూర్



విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్న ఉద్దేశంతో జలమణి పథకం కింద మా పాఠశాలకు రూ.80వేలు మంజూరయ్యాయి. గుత్తేదారు ఐదేళ్లకిందట పరికరాలను అమర్చి పత్తా లేకుండా పోయాడు. అప్పటి ఉంచి జలమణిని ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులకు విన్నవించినా ఎలాంటి స్పందన లేదు. వెంటనే విద్యార్థులకు శుద్ధజలం అందే విధంగా చర్యలు చేపట్టాలి.

ఇంటి నుంచే నీటిని తెచ్చుకుంటున్నాం

- గంగాధర్, 10వ తరగతి విద్యార్థి



తాగునీటికి చాలా ఇబ్బందిగా ఉంది. మేము ఇంటి నుంచే బాటిల్‌లో నీరు తెచ్చుకుంటున్నాం. మధ్యాహ్న భోజనం సమయంలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం.

శుద్ధజలాన్ని అందించాలి

- శివరాజ్, 10వ తరగతి విద్యార్థి



శుద్ధజలం పేరుతో పరికరాలను అమర్చారు. ఒక్క చుక్క కూడా శుద్ధజలం తాగింది లేదు. అధికారులు స్పందించి స్వచ్ఛమైన నీటిని అందుబాటులో ఉంచాలి.

నేడు సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నిర్మల్‌కల్చరల్: శ్రావణమాసం అన్ని మాసాల కంటే విశిష్టమైనది. ఈ మాసం మహిళలకు ప్రత్యేక మాసంగా మహిళలు పేర్కొంటారు. ప్రతీ మంగళవారం మంగళ గౌరివ్రతం, శ్రావణ మాసంలో వచ్చేరెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో చేస్తారు. వరలక్ష్మి విగ్రహాన్ని నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ముత్తైదువులకు పసుపు కుంకుమ, పువ్వులతో పాటు పండ్లు సమర్పించుకుంటారు. శ్రీమహాలక్ష్మి విష్ణువును వక్షస్థలనివాసి, లక్ష్మీదేవి అష్టలక్ష్ములుగా పూజలందుకుంటుంది. లక్ష్మీదేవి శక్తి స్వరూపిణిగా పేరుగాంచిన వరలక్ష్మిని పూజిస్తే సకల లశుభాలు కలుగుతాయన్నది నమ్మకం.

ఖానాపూర్: మండల కేంద్రంలోని వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో గురువారం సాముహిక గురువార ఏకాదశి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. నేడు ఉదయం ఆవహిత దేవతాహోమం, పూర్ణహుతి, మండప ఉద్వాసన, వ్రత ఉద్వాసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వేద పండితులు తెలిపారు. సామూహిక గురువార ఏకాదశి వ్రతాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

నిర్మల్‌టౌన్: శ్రావణ శుక్రవారం పవిత్ర దినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని దేవరకోట లక్ష్మి వేంకటేశ్వర స్వామి, నందిగుండం దుర్గామాత, అయ్యప్ప హరిహరక్షేత్రం, గాయత్రి మాత ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆయా ఆలయాల అర్చకులు తెలిపారు. శ్రావణ శుక్రవారం పవిత్ర దినాన్ని పురస్కరించుకొని ఈ వ్రతాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'పెరిగిన వేతనాలను వెంటనే చెల్లించాలి'

నిర్మల్‌టౌన్: వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఆశ కార్యకర్తలకు పెరిగిన వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాదేమియా అన్నారు. పట్టణంలోని టీఎన్‌జీవో కార్యాలయంలో గురువారం ఆశ కార్యకర్త సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఆశ కార్యకర్తకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 6వేల వేతనం ప్రకటించిన వేతనాలు అందించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీటీటీయూ నాయకులు ఇందిరామాల, గంగామణి, విజయ, తదితరులున్నారు.

'ఆదివాసుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి'



శాంతినగర్‌లో ఆదివాసుల జెండాను ఎగరవేస్తున్న ఆదివాసులు

సారంగాపూర్: ఈ నెల 9న నిర్మల్‌లో నిర్వహించే ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఆదివాసుల నాయకులు సైతం బీరావ్ ఆదివాసులకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కౌట్ల(బి) అనుబంధ గ్రామమైన శాంతినగర్‌లో ఆదివాసుల సంఘం జెండాను ఎగరవేసి, అనంతరం మాట్లాడారు. ఆదివాసులందరూ ఆదివాసుల ప్రపంచదినోత్సవానికి హాజరై ఆదివాసుల కళానృత్యాల పోటీల్లో పాల్గొనలన్నారు.

నవజాత శిశువుకు ముర్రుపాలే అమృతం



బాలింతలతో మాట్లాడుతున్న విజయగౌరి



తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద: నవజాత శిశువుకు ముర్రుపాలు అమృతం లాంటివని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయగౌరి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం మండలంలో పర్యటించారు. అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వ ఆదేశానుసారం బాలికా సంరక్షణ, బాలిక సాధికారతను సాధించే సందేశం ఇచ్చే విధంగా 'బేటి బచావో- బేటి పడావో' నినాదంతో రాఖీలు కట్టారు.

నర్సాపూర్(జి): మండలంలోని టెంబుర్ని గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ భారతి ఇంటింటికీ వెళ్లి గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. రెండు సంవత్సరాల్లోపు పిల్లలకు పోషణ పద్ధతులు, ఆచరించడానికి తగిన చర్యలపై గర్భిణులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మలత, జ్యోతి పాల్గొన్నారు.

ఖానాపూర్: మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ 2, సాయినగర్ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చందురాణి, అనుపమ, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ నిర్మల్



తిరుమల: దండుపాళ్యం-2

వేంకటేశ్: గౌతమ్‌నంద

నారాయణ: ఫిదా

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

లక్ష్మణచాంద: ఎస్సీ కార్పొరేషన్ రుణాల ధరఖాస్తు గడువును ఈ నెల 15వ వరకు పెంచినట్లు ఎంపీడీవో శకుంతల తెలిపారు. ఆసక్తిగల యువతి యువకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన ధరఖాస్తు నకలును ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కడెం: మండలంలోని పాత మద్దిపడగలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలను గురువారం ఏకలవ్య పౌండేషన్ సభ్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో విలాస్, ఎంఈవో గోపాల్, ఎస్ఐ బాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందించారు. ఏకలవ్య పౌండేషన్ వారు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పౌండేషన్ మండల ఇంచార్జీ కొత్తూరి పురుషోత్తం, ఎస్ఎంసీ చైర్మన్ నాగన్న, ప్రధానోపాధ్యాయులు విజయ్ ప్రకాష్, ఉపాధ్యాయులు చారి, శ్రీనివాస్, పోచయ్య, సుదర్శన్, శశిరాజ్ పాల్గొన్నారు.

'నింబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'



ఎంఈవో గోపాల్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

కడెం: మండలంలోని పలు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈవో గోపాల్‌కు వినతి పత్రం అందించారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా గదులు, ఆటస్థలం, ప్రహరీ, మూత్రశాలలు లేవన్నారు. కనీస విద్యార్హతలు లేని వారితో విద్యాబోధన చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడి తిరుపతి, జిల్లా కార్యదర్శి సురేష్ తదితరులున్నారు.

'ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న తిలక్‌రావు

ఖానాపూర్: పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి ఖానాపూర్ శివారులోని కొమురం భీం చౌరస్తాలో 110 ఎకరాల ప్రభుత్వం స్థలాన్ని కొనుగోలు చేసినప్పటికీ ఇప్పటి వరకూ వాటిని పంపిణీ చేయలేదని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కడపత్రి తిలక్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ భూమిలోవేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడం ఎంత వరకు సమంజసమన్నారు. అధికారులు స్పందించి ఇళ్ల స్థలాలను పంపిణీ చేయకపోతే వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కత్తుల శ్రీకాంత్, నాయకులు కోరండ్ల సుధీర్, రైస్‌బేగ్, మొయిన్‌ఖాన్, రహమతుల్లా, శ్రీకాంత్, సుమన్ తదితరులున్నారు.

ఎస్సారెస్పీ పునరుజ్జీవం సభను విజయవంతం చేయండి

● శంకుస్థాపన కార్యక్రమానికి రానున్న సీఎం కేసీఆర్: మంత్రి అల్లోల



మాట్లాడుతున్న మంత్రి అల్లోల

నిర్మల్‌కల్చరల్: ఈ నెల 10న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథక శంకుస్థాపనకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నారని, సభను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం దివ్య గార్డెన్‌లో నిర్మల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎస్సారెస్పీ ఆధునీకరణ పనులను వెయ్యి కోట్లతో శంకుస్థాపన చేస్తారని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవన జరిగితే నిర్మల్ జిల్లాతో పాటు కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం తదితర ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వస్తున్నందున నిర్మల్ జిల్లా నుంచి లక్ష మంది తరలివచ్చేందుకు కార్యకర్తలు కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. నిర్మల్ నియోజకవర్గం నుంచి 50వేల మందిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సభకు హాజరయ్యేలా చూడాలని ఆయన ఇతర నాయకులకు సూచించారు. ప్రతీ గ్రామం నుంచి కార్యకర్తలను, ప్రజలను పెద్ద ఎత్తున సభకు తరలించాలని, అందుకు ఇతర ప్రైవేటు వాహనాలను మాట్లాడుకోవాల్సిందిగా పేర్కొన్నారు. ప్రధానంగా రైతులను తరలించేందుకు కృషి చేయాలన్నారు. ఈ నెల 7న ముధోల్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న మంత్రి అల్లోల తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఎయంసి చైర్మన్‌లు దేవేంధర్ రెడ్డి, రాజ్ మహ్మద్‌తో పాటు నిర్మల్ నియోజకవర్గానికి చెందిన జడ్పీటీసీలు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించాలి

● పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సునారికారి రాజేష్



మెనూ అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖానాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్‌ను వెం టనే విధుల నుంచి తొలగించాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం పాఠ శాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పీడీఎస్‌యూ నాయకులు పరిశీలించారు. విద్యా ర్థులకు సరిపడా భోజనం పెట్టడం లేదని ఆరోపి ంచారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ఎంతైనా ఖర్చు చేస్తామని ప్రకటిస్తుంటే ఇక్కడ మా త్రం విద్యార్థులు అర్ధకాలితో ఉండేలా స్థానిక అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థులకు శుద్ధజలం అందించేందుకు ఏర్పాటు చేసిన యంత్రం పని చేయడం లేదన్నారు. ఈ విషయమై తాము కలెక్టరుకు, ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయమై పాఠశాల వార్డెన్ మమతను వివరణ కోరగ తమ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా భోజనం పెడుతున్నామని, కొంత మంది కావాలనే ఉద్దేశ పూర్వకంగానే తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. పది రోజుల క్రితం ఖానాపూర్ ఎంపీపీ ఆకుల శోభారాణి సైతం తనిఖీ గమనార్హం.

'సమాజ సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ సేవలు'

ఖానాపూర్: సమాజ సేవనే పరమావధిగా లయన్స్‌క్లబ్ ముందుకు పోతోందని లయన్స్‌క్లబ్ గవర్నర్ మామిడాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గురువారం ఖానాపూర్ లయన్స్‌క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లయన్స్‌క్లబ్‌కు అన్నపూర్ణగా నామక రణం చేయడాన్ని కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నపూర్ణ అధ్యక్షుడిగా కడార్ల గంగనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా కే.గంగారెడ్డి, కోషాధికారిగా అంకం శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా దాత్రిక, పి రమేష్, కార్యదర్శిగా అంకం లక్ష్మీరా జం, జిల్లా చైర్‌పర్సన్‌గా అయిల్నేని సంజీవరావు, కారింగుల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ అధ్యక్షుడు బాపురావు, ప్రథమ, ద్వితీయ గవర్నర్లు డాక్టర్ సిహెచ్ ప్రకాష్‌రావు, వీరేశం, రీజ నల్ చైర్మన్ సతీష్ గౌడ్, జోన్ చైర్మన్ బి ప్రవీణ్, జీఎంటి కో ఆర్డి నేటర్ ఏ సంజీవరెడ్డి, మాస్టర్ ఆఫ్ సెరమని ఎం.రాజన్న, ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాలకృష్ణ, టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంకం రాజేందర్, కామారెడ్డి, నిర్మల్ లయ న్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మున్యాల్‌లో ఘనంగా తీజ్ సంబరాలు



ఉత్సవాల్లో పాల్గొన్న సీఐ పెద్దన్న కుమార్

దస్తూరాబాద్: మండలంలోని మున్యాల్ గ్రామంలోని లంబాడీ తండాలో గురువారం తీజ్ ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. లంబాడా యువ తులు 11 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాసలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం గ్రామంలో తీజ్‌తో ఊరేగింపుగా వెళ్లి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ ఉత్సవాలల్లో ఖానాపూర్ సీఐ పెదన్న కుమార్, ఎస్ఐ కోదాడి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భుక్య రాజు నాయక్ తదితరులున్నారు.

రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్ఈవో

ఖానాపూర్ రూరల్: వ్యాధుల రాకుండా అప్రమత్తంగా ఉంటూ వైద్యాధికారుల సూచనలు పాటించాలని హెచ్ఈవో తుప్రాన్ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పాత ఎల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నట్టల నివారణ, కీటక జనిత వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ నెల 17 నుంచి మీజిల్స్ రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలు, ఈ నెల 10న నట్టల నివారణకు అల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నామని తెలిపారు. 1 సంవ త్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు పిల్లందరూ ఈ మాత్రలు వేసుకోవాలని, అలాగే కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా వ్యాధులు ప్రభలకుండా పరిశుభ్రతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఎస్ఎస్ హెచ్ఎం శంకరయ్య, విద్యకమిటీ చైర్మన్ గంగామణి, పిఎస్ హెచ్‌యం శంకర్ నారాయణ, ఎఎన్ఎం స్వప్న, గంగామణి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పోశెట్టి, విజయ్, రాజన్న, మురళీధర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో బుధవారం రుబెల్లా వ్యాక్సిన్‌పై ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ సమత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమత మాట్లాడుతూ రుబెల్లాకు సంబంధించిన మూడు వ్యాధులకు మురిస్ హిల్మాస్ మొదటిసారిగా మందును కనిపెట్టడం జరిగిందన్నారు. మొదటి వ్యాక్సిన్‌ను 12 నుంచి 15 నెలల్లోపు పిల్లలకు, రెండవ వ్యాక్సిన్‌ను 4 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల్లోపు పిల్లలకు ఇస్తామన్నారు. రుబెల్లా, తట్టు వ్యాధుల నివారణకు ఈ టీకాలు ఉపయోగపడుతాయన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలందరికి ఈ టీకాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, ఎంపీటీసీ విద్యులత ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

'ఎంగ్లాపూర్‌ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి'



మంత్రికి వినతి పత్రం అందజేసిన గ్రామ ప్రజలు

పెంబి: మండలంలోని గుమ్మెన ఎంగాపూర్‌ను నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాకాల రాంచంధర్, గ్రామస్థులు గోరిపెద్దయ్య, ఉప్పు శంకర్, భీమన్న, భీంరావ్, తదితరులు ఉన్నారు.

నేడు శిశుమందిర్ పాఠశాలల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

ముథోల్/లోకేశ్వరం: శ్రావణ శుక్రవారం సందర్భంగా ముథోల్, లోకేశ్వరం శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలల్లో శుక్రవారం ఉదయం 9.30 నిమిషాలకు సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించనున్నట్లు పాఠశాలల ప్రధానాచార్యులు నామాల భోజన్న, చక్రపాణిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వంద మంది మహిళలతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఆ సక్తి గల మహిళలు వరలక్ష్మి వ్రతాల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు కోరారు.

తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం: ఆర్‌వో

ముథోల్: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, ప్రతీ తల్లి తన బిడ్డకు పాలను తప్పని సరిగా పట్టించాలని రీజినల్ ఆర్గనైజర్ కస్తాల ప్రమీల అన్నారు. గురువారం ముథోల్‌లోని శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని, ఇందులో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. తల్లిపాలపై మహిళలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో విజయలక్ష్మి, సీడీపీవో చాయాదేవి, స్థానిక సర్పంచ్ అనిల్, సూపర్‌వైజర్‌లు రాజేశ్వరి, శారద, విడిసి విజయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ అర్జున్‌లున్నారు.

కుభీర్‌లో..

కుభీర్: మండల కేంద్రంలోని ఆరు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని కాలనీల్లో ఇంటింటా తిరుగుతూ తల్లిపాల విశిష్టతను గురువారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతీ, అంగన్‌వాడీ కార్యకర్తలు సంతోషి, కృష్ణవేణి, యశోధ, సత్యశీల ఉన్నారు. మండలంలోని పల్సి, కస్రా గ్రామాల్లో తల్లిపాల వారోత్సవం జరిగింది. కస్రాలో అంగన్‌వాడి కార్యకర్త తిప్ప అరుణ, ఏఎన్ఎం శోభ పాల్గొనగా పల్సిలో గ్రామంలో తల్పిపాల వారోత్సవాల్లో భాగంగా ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కోకల రాములు, సర్పంచ్ హన్మండ్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కుంటాల: మండల కేంద్రం కుంటాలకు చెందిన మట్ట లింగవ్వ ఇటీవల అనారోగ్య పాలవగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.12వేల చెక్కును గురువారం ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాభివృద్ధి కోసం అనేక పథకాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దత్తు, నా యకులు సట్ల గజ్జారాం, గంగాపురం రమేష్, సుదర్శన్‌రెడ్డి, రాజులున్నారు.

ట్రిపుల్ ఐటీలో కొనసాగుతున్న కాంట్రాక్టు అధ్యాపకుల ఆందోళన

బాసర: బాసర ఆర్జీయూ కేటి ట్రిపుల్‌లో కాంట్రాక్టు అధ్యాపకుల ఆందోళన కొనసాగుతుంది. ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీలో పని చేసే కాంట్రాక్టు అధ్యాపకులు గత 25 రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. గురువారం కూడా అధ్యాపకులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆవుకు సమర్పిస్తూ వినూత్న నిరసన తెలిపారు. భోజన విరామ సమయంలో యూనిర్సిటీ ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకులు సంఘం అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించే వరకు ఈ ఆందోళన కొనసాగిస్తామన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఈజీఎస్ ఏపీవో

లోకేశ్వరం: ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న శ్మశానవాటిక అభివృద్ధి పనులను గురువారం ఈజీఎస్ ఏపీవో శివలింగయ్య పరిశీలించారు. మండలంలోని రాజురా గ్రామంలో స్మశానవాటిక పనులను పరిశీలించిన ఆయన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. శ్మశానవాటికకు 9 లక్షల రూ. 90 వేలు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులున్నారు.

తట్టు బెరుల్ల టీకాలపై అవగాహన

కుంటాల: తట్టు, బెరుల్లా టీకాలను ఈ నెల 17న వేయనుండగా ఈ నెల 10న నేషనల్ డీవార్మింగ్ దినం సందర్భంగా గురువారం మండల కేంద్రమైన కుంటాలలో హెల్త్ సూపర్‌వైజర్ చిన్నన్న అంగన్‌వాడీ టీచర్లను అవగాహన కల్పించారు. ఈ టీకాలను 15ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బది ఉన్నారు.

రైతు సమగ్ర సర్వేకు సహకరించండి

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది నిర్వహిస్తున్న రైతు సమగ్ర సర్వేకు రైతులు సహకరించాలని వీఆర్‌వో సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని లింబా(బి) గ్రామంలో రైతుల ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. పట్ట పాసు పుస్తకాలు, భూముల వివరాలు, పేర్లలో తప్పులుంటే, పహనీలు 1బి, అభ్యంతరాలు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో నవీన్‌సింగ్, సర్పంచ్ మల్లేష్, రైతులున్నారు.

నేడు అంబేద్కర్ యువజన సంఘ సమావేశం

లోకేశ్వరం: మండలంలోని హవర్గ జైభీం ఫంక్షన్‌హాల్‌లో మండల అంబేడ్కర్ యువ జన సంఘ సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు దిగంబర్ తెలిపారు. శుక్రవారం రాజకీయ బౌద్ధ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమేష్ వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం నాయకులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శిథిలావస్థలో గ్రంథాలయ అద్దె భవనం

● సొంత భవనం కోసం స్థలం మంజూరైనా నిర్మాణానికి నోచుకోని వైనం ● ఇబ్బందుల్లో పాఠకులు

కుభీర్: మండల కేంద్రంలోని గ్రంథాలయానికి గ్రహణం పట్టుకుంది. పుస్తకాలు వార్త పత్రికలతో కళకళలాడాల్సి గ్రంథాలయం అనేక సమస్యలతో వెలవెలబోతుంది. ప్రతీ రోజు సుమారు వంద మందికి పైగా వచ్చే పాఠకులు గ్రంథాలయానికి సొంత భవనం లేక ఇరుకు గదిలో ఇబ్బందులు పడుతున్నారు. పురాతన పెంకుటిల్లు కావడంతో ఎప్పుడు కూలి పడుతుందోనని పాఠకులు భయపడుతున్నారు. కొలువులకు నోటిఫికేషన్లు ఇస్తున్న తరుణంలో మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల వారికి ఉపయోగకరంగా ఉండాల్సిన గ్రంథాలయం నేడు సమస్యల తో కొట్టు మిట్టాడుతుంది. ఈ భవన నిర్మాణం కోసం మండల కేంద్రంలో గణేష్ నగర్‌లో స్థలాన్ని కేటాయించారు. అయినా నిర్మాణం చేపట్టక పోవడంతో స్థలం కబ్జాకు గురవుతున్నట్లు ఆరోపణలున్నాయి. పురాతన భవనంలో సౌకర్యాలు లేక వేలాది రూపాయలు విలువ చేసే పుస్తకాలను సంచుల్లో నింపి మూలన పడేశారు. దిన పత్రికలు సైతం గ్రంథాల యంలో భద్రత



పెంకుటింట్లో కొనసాగుతున్న గ్రంథాలయం

లేకుండా పోయింది. కొంత మంది పాఠకులు ఎవరికి కావాల్సినవి వారు తీసుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించి పుస్తకా లు, దిన పత్రికలు అందుబాటులో ఉంచాలని పాఠకులు కోరుతున్నారు.

నూతన భవనాన్ని నిర్మించాలి



గ్రామస్తులు నయాబాది కాలనీలో కేటాయించిన స్థలంలో పాఠకులకు కావాల్సిన సౌకర్యాలతో భవన నిర్మాణం నిర్మించి పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి.

-విజయ్‌కుమార్,యువజన సంఘం అధ్యక్షుడు.

అస్తవ్యస్తంగా మారింది



గ్రంథాలయ అద్దె భవనం శిథిలావస్థకు చేరడ ంతో నిర్వాహణ అస్తవ్యస్తంగా మారింది. విద్యార్థులకు పాఠకులకు కావాల్సిన పుస్తకాలు మూటకట్టి మూలన పారేశారు. దీంతో నిరుద్యోగ యువతకు ఇబ్బందులు తప్పడం లేద.

-జామ్‌గాం లక్ష్మణ్, నాయకుడు.

దశల వారీగా గ్రామాల అభివృద్ధి

● ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

భైంసా రూరల్: గ్రామాల్లో దీర్ఘకాలంగా సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, వాటిని దశల వారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సుంక్లీ గ్రామంలో ఆయన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నమన్నారు. ఇప్పటికే తాగునీరు. సీసీ రోడ్లు, కమ్యూటినీ భవనాలు, విద్యుత్ సౌకర్యం, పాఠశాల భవనాలు వంటి అభివృద్ధి పనులను ఆయా గ్రామాల్లో చేపట్టామన్నారు. అలాగే సుంక్లీ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామస్తులు కలిసికట్టుగా ఉండి మరిన్ని అభివృద్ధి పనులు చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం జాతీయ గ్రామీణ ఉపాధి హామి


రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పథకం, ఏకగ్రీవ నిధులు రూ. 15 లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, తెలంగాణ జాగృతి అధ్యక్షుడు పండిత్‌రావు, మాజీ సర్పంచ్ ప్యాట ముత్యంరెడ్డి, గౌర శ్రీనివాస్, ముత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవగాహన పెంపుతో అగ్ని ప్రమాదాలు తగ్గుముఖం

● అగ్ని మాపక శాఖ జిల్లా సహాయాధికారి ధర్మ

భైంసా: ప్రజలు అవగాహన పెంపొందించుకొని అప్రమత్తతో వ్యవహరిస్తుండటం మూలంగానే జిల్లాలో అగ్ని ప్రమాదాలు చాలా వరకు తగ్గు ముఖం పట్టాయని అగ్ని మాపక శాఖ జిల్లా సహాయాధికారి బి. ధర్మ పేర్కొన్నారు. గురువారం భైంసా అగ్ని మాపక శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. అగ్ని ప్రమాదాల నివారణపై కల్పిస్తూ అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, ప్రదర్శనలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రస్తుతం 25 నుంచి 35 శాతం వరకు ప్రమాదాలు తగ్గాయన్నారు. ప్రజలకు అగ్ని ప్రమాదాల జరుగడానికి గల కారణాలు, తీసుకోవాల్సిన నివారణ చర్యలు, పాటించాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై మరింత చైతన్యపరచేందుకు గాను అవగాహన కార్యక్రమాలను పెంపొందిస్తామన్నారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రాన్ని శాఖ జిల్లా సహాయాధికారి బి.ధర్మ తనిఖీ


సిబ్బంది పని తీరును పరిశీలిస్తున్న దృశ్యం

చేశారు. నిర్వాహణ వ్యవస్థకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వాహనాల కండీషన్‌ను పర్యవేక్షించారు. అనంతరం ఫైర్ సిబ్బందికి టెక్నికల్ డ్రిల్, వెహికిల్ డ్రిల్, బ్రీతింగ్ అపరేషన్ సిస్టమ్ తదితర విభాగాలకు సంబంధించి పరీక్షలను నిర్వహించారు. దేహధారుడ్య సామర్థ్యం నిర్ధారణ కోసం పలు పోటీలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ బి.చరణ్ కుమార్‌తో పాటు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. .

ముమ్మరంగా కొనసాగుతున్న పారిశుధ్య పనులు

కుభీర్: మండలంలోని కుప్టి, వర్ని, గ్రామాల్లో గురువారం ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కుప్టి వర్ని గ్రామాల్లో పారిశుధ్య పనులను గురువారం ముమ్మరం చేయించారు. ఈ సందర్భంగా మురి కాలువల్లోని పూడికలను, చెత్త కుప్పలను సిబ్బందితో తొలగించారు. నీటి వనరుల వద్ద మురికి నీరు చేరకుండా చర్యలు తీసుకుని తాగునీటి వనరులలో ఫ్లోరినేషన్ చేయించారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకుకోవాలని సిబ్బందికి సూచించారు.

ఇంటర్వ్యూ

ఉపాధి హామీలో సామాజిక సమస్యల పరిష్కారం



ప్రమీల, ఏపీవో, భైంసా.

ఆంధ్రజ్యోతి: ఉపాధి హామీలో ఎలాంటి పనులు చేపడుతున్నారు.?

ఏపీవో: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా గ్రామాల్లో ప్రజలు ధీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులు చేపడుతున్నాం. శ్మశాన వాటికలను వైకుంఠ ధామంగా తీర్చిదిద్దుతున్నాం. ఒక్కో వైంకుఠధామానికి రూ.10 లక్షలు ఖర్చు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇవి కాకుండా ఎలాంటి పనులు చేపడుతున్నారు.?

ఏపీవో: ప్రభుత్వం మంజూరు చేసిన వంట గదులను ఉపాధి హామీ ద్వారా చేపడుతున్నాం. ఒక్కో వంటగదికి ప్రతిపాదల మేరకు దాదాపు రూ.2లక్షల వరకు వెచ్చిస్తున్నాం. గ్రామాల్లో అత్యవసరమైన అభివృద్ధి పనుల కోసం తీర్మాణాలు ఇస్తే వాటి కోసం ప్రతిపాదనలు పంపిస్తాం. అలాగే గ్రామాల్లోని గోర్లు, మేకలు, పశువుల పెంపకం దారులకు షెడ్డులు, పశువుల పాకలు ఉన్నాయి. గ్రామ సభ తీర్మాణంతో లబ్ధిదారులు దరఖాస్తుల చేసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: హరితహారం విజయవంతాని ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.

ఏపీవో: ఈజీఎస్ ద్వారా 2 లక్షల మొక్కలను రైతుల ద్వారా పొలం గట్లపై నాటిస్తున్నాం. ఇప్పటికే 48వేల మొక్కలను నాటాం. మరో లక్ష 50 వేల గుంతలను తవ్వి ఉంచాం.

-భైంసా రూరల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

‘ప్రతి విద్యార్థికి మీజిల్స్ వ్యాక్సిన్ అందేలా చూడాలి’

భీమిని: ప్రతి విద్యార్థికి మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్లు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ సూచించారు. గురువారం భీమిని మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణాంతక వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎమ్ఆర్ టీకా ప్రయోజనాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వారికి సూచించారు.


వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న స్త్రీ, శిశు సంక్షేమాధికారి

7వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని రౌఫ్‌ఖాన్ అంగన్‌వాడీలను ఆదేశించారు. 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పిల్లలందరికీ నివారణ మాత్రలు అందించాలన్నారు. ఈనెల 17న టీకా కార్యక్రమంలో ఆయా పాఠశాలల్లో విద్యార్థులందరూ హాజరయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వీరిలో 9 నెలల నుంచి 15 ఏళ్ల మధ్య ఉన్న పిల్లలకు అంగన్‌వాడీ, పాఠశాలల్లో ఎమ్ఆర్ టీకా అందించాలని అన్నారు.

ఈ సందర్భంగా భీమిని పీహెచ్‌సీ వైద్యుడు అనీష్ టీకా వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, ఎంపీడీఓ శంకర్, అంగన్‌వాడీ సూర్‌వైజర్ విష్ణుప్రియ, ఈఓపీఆర్‌డీ శంకర్, సీనియర్ సహాయకులు గిరిధర్‌రావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ రెండో దశ కౌన్సెలింగ్‌లో అవకాశం ఇవ్వాలని వినతి


ఐటీఐ కన్వీనర్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

శ్రీరాంపూర్: ఐటీఐలో చేరేందుకు రెండో దశ కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్‌లో నూతన అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు ఐటీఐ కన్వీనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాలా మంది అభ్యర్థులు ఐటీఐ కోర్సుల్లో చేరాలని ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని విన్నవించారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని శ్రీరాంపూర్, జన్నారం, మందమర్రి ఐటీఐల్లో ఎస్ఈవీటీ గుర్తింపు ఉన్న వివిధ ట్రేడుల్లో అడ్మిషన్ కేటాయించకపోవడం వల్ల వందలాది విద్యార్థులకు సీటు దొరకడం లేదన్నారు. ఈ విషయం ఆసరాగా చేసుకుని పలు ప్రైవేట్ ఐటీఐలు అందిన కాడికి దోచుకుంటూ సామాన్య, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా మిగిలిన అభ్యర్థులందరికి మరోమారు అవకాశం కల్పించాలని విన్నవించారు.

ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్‌లో ఐక్య విద్యార్థి సంఘం నాయకులు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి అరిగెల తిరుమల్‌రావు, టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు చిప్పకుర్తి శ్రీనివాస్, టీవీఎస్ నాయకులు ప్రసాద్, ఊరటి రాజమౌళిలు పాల్గొన్నారు.

గీత కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

జన్నారం: రాష్ట్రంలోని గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఖేష్ గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని పీఆర్‌టీయూ భవన్‌లో గీత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల ముకేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారన్నారు. వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. అంతే కాకుండా 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గత కార్మికులు రాజుగౌడ్, రవిగౌడ్, లింగాగౌడ్, సతీష్‌గౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్‌రూల్స్‌తో విద్యారంగ సమస్యలు పరిష్కారం

● పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి

జైపూర్: ఏకీకృత సర్వీసు నిబంధనల అమలుతోనే విద్యా రంగ సమస్యలు పరిష్కారమవుతాయని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి ఇన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం జైపూర్ జడ్పీ హైస్కూల్‌లో భీమారం, జైపూర్ మండలశాఖల సమావేశానికి హాజరై ఆయన ప్రసంగించారు. ఏకీకృత సర్వీసు నిబంధనలను రాష్ట్రపతి ఆమోదం పొందడంతో సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైందన్నారు. ఏకీకృత నిబంధనలు రూపొందించి అమలు పర్చడం వల్ల ఖాళీలన్ని పదోన్నతుల ద్వారా నియామకాలు భర్తీ అవుతాయని పేర్కొన్నారు. దీంతో పర్యవేక్షక వ్యవస్థ పటిష్టమవడం, సబ్జెక్టు టీచర్ల కొరత తీరి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2018జులై నుంచి నూతన వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉన్నందున పీఆర్‌సీపై వెంటనే కమిషన్ నియమించాలని కోరారు. టీపీఎస్ భూతాన్ని రాష్ట్రం నుంచి తరిమివేసేందుకు కార్యచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోలి మనోహర్‌రావు, రాంనారాయణ, వెంకటస్వామి, శ్రీమూర్తి, సురేందర్, ఉపాధ్యక్షుడు సంపత్, రాంకోటి రెడ్డి, పెట్టం లచ్చన్న, జిల్లా మహిళ కార్యదర్శి ధనలక్ష్మి, మండల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి ఇన్నారెడ్డి

6న డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

● బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి టౌన్: ఈ నెల 6వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని భవిత డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. భవిత డిగ్రీ కళాశాల ప్రభుత్వ టాక్స్ సౌజన్యంతో ఈ శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014-17 వరకు డిగ్రీ పూర్తి చేసిన, ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. డిగ్రీలో డీఎస్పీ, మైక్రో బయాలజీ వారు అర్హులని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 65 మందిని ఎంపిక చేసి వారికి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించడానికే ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి దాదాపు 35లక్షల ఖర్చుతో వృత్తి, నైపుణ్యం శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో భవిత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భావన రుచి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల సుధర్శన్, సాంఘీక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

భీమన్న గుట్టపై నిర్మాణాల నిలిపివేత?



ప్రస్తుతం ధర్మాసాగర్ చెరువు ఆనవాళ్ల దృశ్యం

● జారీ అయిన మౌఖిక ఆదేశాలు ● విమర్శలు, ఆందోళనలు, వాస్తు దోషాలే కారణం ● నిజమైన 'ఆంధ్రజ్యోతి' కథనాలు

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

గత కొద్ది రోజుల నుంచి తీవ్రమైన రాజకీయ దుమారం రేపుతూ ప్రతిపక్షాలకు అధికార పక్షంపై విమర్శనాస్త్రంగా మారిన సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణానికి బ్రేక్ పడినట్లు విశ్వసనీయ సమాచారం. చారిత్రాక భీమన్న గుట్టపై కలెక్టరేట్ భవనాలు నిర్మించ తలపెట్టిన ప్రాంతం వాస్తు ప్రకారం దోషంగా ఉండడం, ఈ ప్రాంతం నిర్మల్ పట్టణానికి దూరంగా ఉండడంతో పాటు పట్టణ నడి బొడ్డున భవనాలు, ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉండడం లాంటి అంశాలన్ని ఈ 'బ్రేకింగ్'కు ప్రధాన కారణమయ్యాయంటున్నారు. దీనికి తోడు స్థానిక ముదిరాజ్ కులస్థులు, కాంగ్రెస్, బీజేపీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నందున ప్రభుత్వం పనుల నిలుపుదలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అయితే ప్రస్తుతం మౌకిక ఆదేశాలు వెలువడినప్పటికీ దీనిపై ఒకటి రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నట్లు సమాచారం. భీమన్న గుట్ట నిర్మాణాలకు తోడుగా స్థానిక ధర్మాసాగర్ చెరువులో పార్కు, వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను నిలిపివేయాలంటూ ప్రభుత్వం ద్వారా ఆదేశాలు వెలువడినట్లు సమాచారం. చెరువులో పార్కు, ఇతర నిర్మాణాలను చట్ట విరుద్ధమన్న ఆరోపణలున్నాయి. సీతాసాగర్ చెరువు, భీమన్న కుంటలను ఆనుకొని భీమన్న గుట్ట సమీపంలో అధికారపార్టీకి చెందిన అగ్రనేత కుటుంబ సభ్యులకు, బంధువులకు భూములున్నాయని, ఆ భూములను రక్షించుకునేందుకే కాకుండా, రియల్ వ్యాపారం కోసమే నిబంధనలు, వాస్తవ పరిస్థితులను ఉల్లంగిస్తున్నారంటూ అధికార పక్షంపై ప్రతిపక్షాలు ఎదురుదాడి కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో సీఎం తన ఆస్థాన వాస్తు పండితులైనా సుద్ధాల సుధాకర్ తేజను స్వయంగా భీమన్న గుట్టకు, ధర్మసాగర్ చెరువు వద్దకు రహస్యంగా పంపి వాస్తవాలపై ఆరా తీయించారు. ఆస్థాన వాస్తు పండితుడు ఇక్కడి నిర్మాణాలపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో సీఎం సైతం ప్రతిపాధనలకు బ్రేక్ వేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మొదటి నుంచి ఆంధ్రజ్యోతి ధర్మాసాగర్ చెరువులో నిర్మాణాల లోపాలపైనా, భీమన్న గుట్టపై నిర్మాణాల ప్రతిపాధనలపై వరుసగా కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. అంతటా వీటిపై వ్యతిరేకత ఉన్న అధికార పార్టీ నేతల స్వలాభం కోసం ఈ తతంగం అనే వాస్తవిక విషయాన్ని ఆంధ్రజ్యోతి మొట్ట మొదట వెలుగులోకి తెచ్చింది. ఆంధ్రజ్యోతి కథనాలన్ని నేడు పరోక్షంగా నిజమవుతుండడం గమనార్హం.

● నిలిపివేతపై మౌఖిక ఆదేశాలు

భీమన్న గుట్టపై సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాలు చేపట్టవద్దంటూ ఆర్అండ్‌బీ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ గణపతిరెడ్డి సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులకు మౌకిక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో అధికారిక ఆదేశాలు వెలువడనున్నట్లు తెలిసింది. వాస్తు దోషాలతో పాటు సాంకేతిక పరమైన, వ్యయ భారకారణాల పేరిట నిర్మాణాలకు బ్రేక్ వేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అలాగే ధర్మాసాగర్ చెరువులో పార్కు, వాకింగ్ ట్రాక్ పనుల నిర్మాణాలను తాత్కలికంగా నిలిపి వేసినట్లు తెలుస్తోంది.

● వాస్తు పండితుడి సలహా మేరకే

సీఎం చంద్రశేఖర్ రావు అంతరంగిక వాస్తు సలహదారుడు సుద్దాల సు ధాకర్ తేజ స్వయ ంగా భీమన్న గుట్ట ను సందర్శించడం కలకలం రేపింది. ఆయన ఇటీవల ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ గణపతిరెడ్డితో కలిసి ఇక్కడికి వచ్చారు. గుట్టకు ఆనుకొని ఉన్న చెరువులు, అక్కడి బండరాళ్లు, మిగతా స్థలమంతా వాస్తుదోషంగా ఉందంటూ సుధాకర్ తేజ నిర్ధారించినట్లు వినికిడి. అలాగే ఈఎన్‌సి సైతం ఇక్కడి స్థలం నిర్మాణానికి పనికి రాద ంటూ వెల్లడించినట్లు సమాచారం. వీరిద్దరి విశ్వసనీయ నివేదికలు ప్రస్తుతం కీలకంగా మారాయంటున్నారు.

● ప్రత్యామ్నాయ స్థలాల కోసం ఆదేశాలు

సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణాల కోసం ప్రత్యామ్నాయ స్థలాలను అన్వేషించాలంటూ ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో భీమన్న గుట్టపై నిర్మాణాల ప్రతిపాధనలను ప్రభుత్వం విరమించుకోనున్నట్లు సమాచారం.

● నిలిచిపోయిన టెండర్ అగ్రిమెంట్

భీమన్న గుట్టపై సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణాల పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా ఇటీవలే పూర్తయింది. ఈ పనులను ఎన్‌సీసీ సంస్థ దక్కించుకున్న సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత నివేదికలు, సర్కారు నిర్ణయం కారణంగా ఈ టెండర్‌కు సంబంధించిన అగ్రిమెంట్ ప్రక్రియ వాయిదా పడినట్లు సమాచారం.

● ప్రతిపక్షాలకు అస్త్రంగా..

ఊరికి దూరంగా భీమన్న గుట్టపై నిర్మించతలపెట్టిన కలెక్టరేట్ భవనాలు అధికార పార్టీ నేత స్వప్రయోజనం కోసమేనని, గుట్ట చుట్టూరా ఉన్న నేత బందవుల భూములకు డిమాండ్ సృష్టించేందుకేనంటూ కాంగ్రెస్, బీజేపీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. దీనికి తోడుగా ధర్మాసాగర్ చెరువులో పార్కు నిర్మాణానికి వ్యతిరేకంగా కూడా ప్రతిపక్షాలు నిరసనలు జరుపుతున్నాయి. అధికార టీఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్ష పార్టీలు భీమన్న గుట్ట నిర్మాణాలకు, ధర్మాసాగర్ చెరువులో నిర్మాణాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజల మద్దతు కూడా గట్టే ప్రయత్నం చేస్తున్నాయి.

● వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి'

భీమన్న గుట్ట, ధర్మాసాగర్ చెరువులో నిర్మాణాలపై 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలను ప్రచురించి కదలిక తెచ్చింది. మొదటి నుంచి ఆంధ్రజ్యోతి చెబుతున్నట్లుగానే అంతా జరుగుతుండడం విశేషం. చివరకు వాస్తు దోషం విషయాన్ని కూడా మొట్ట మొదట ఆంధ్రజ్యోతి తన కథనం ద్వారా వివరించింది.

భూసేకరణ నోటిఫికేషన్‌ను జారీ చేయాలి

● రైతులకు త్వరితగతిన డబ్బులను చెల్లించాలి: మంత్రి అల్లోల

నిర్మల్‌టౌన్: కాళేశ్వరం ప్రాజెక్టు 27,28 ప్యాకేజీ, సదర్మాట్ బ్యారేజీ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ నోటిఫికేషన్లను వెంటనే జారీ చేసి రైతులకు డబ్బులు చెల్లించాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 27,28వ ప్యాకేజీ, సదర్మాట్ ప్రాజెక్టుల భూ సేకరణ, మిషన్ భగీరథ, హరితహారంపై నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సాగునీరందించడానికి సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు రైతులకు మంచి భవిష్యత్‌నిస్తుందన్నారు. ప్రాజెక్టులకు భూమిని ఇస్తున్న రైతులకు మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు. భూసేకరణకు ఎన్నో అడ్డంకులు వచ్చినందునా లైనింగ్ పనులకు జాప్యం జరిగిందన్నారు. 27వ ప్యాకేజీ భూసేకరణకు 7 భూసేకరణ నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందని, మిగతా నోటిఫికేషన్లు సోమవారంలోగా ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి 10 కోట్లు జిల్లా యంత్రాంగం వద్ద నిల్వ ఉన్నాయని వెంటనే నోటిపికేషన్లు జారీ చేయాల్సిందింగా ఆదేశించారు. భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేసి సంబంధిత రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని అన్నారు. రబీలో 1.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని జిల్లాలో పండించడం జరిగిందన్నారు. ఈ నెల 10న సీఎం ఎస్సారెస్పీ పునరుజ్జీవం పనులకు శంకుస్థాపన చేస్తారని, నిర్మల్ జిల్లాలో 27,28 ప్యాకేజీ ప్రాజెక్టు కెనాల్, కడెం, గడ్డెన్న వాగు, స్వర్ణ ప్రాజెక్టు, సదర్మాట్ ప్రాజెక్టులలో నీరు నిండి జలకళ ఏర్పాడుతుందన్నారు. మిషన్ భగీరథ పనులపై మంత్రి సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈపథకాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ పనులు, ఇంటెక్‌వెల్ నిర్మాణాలు, సంప్స్ నిర్మాణం తదితర ప నుల పురోగతిపై సమీక్షించారు. మిషన్ భగీరథ ప నులను డిసెంబర్ 31లోగా అందించాలని, జనవరి 1 నుంచి ప్రతీ ఇంటికి తాగునీరు అందించాలని అధి కారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ వెంబడి కెనాల్ పక్కన హరితహారంలో భాగంగా మొక్కలు నాటాలని మంత్రి ఎస్‌ఈని ఆదేశించారు. అనంతరం మిషన్ భగీరథ ఎస్‌ఈ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో మిషన్ భగీరథ పథకం కింద 665 హబిటేషన్లకు తాగునీరందించాలనేది లక్ష్యమని, నిర్మల్ నియోజకవర్గంలో 206 హబిటేషన్లకు గాను 90 గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ పనులు పూర్తి చేశామని, నవంబర్ 17లోగా అంతర్గత పనులు పూర్తి చేస్తామన్నారు. ముథోల్ నియోజకవర్గంలో 245 హబిటేషన్లకు నీరు అందించాలనేది లక్ష్యం కాగా 132 గ్రామాల్లో అంతర్గత పైప్ లైన్ పనులను పూర్తి అయ్యాయని, మిగతా వాటిని నవంబర్ 17లోగా పూర్తి చేస్తామన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో 214 హబిటేషన్లకు నీరు అందించాలనేది లక్ష్యంగా కాగా 370.2 కిలో మీటర్లకు పైప్‌లైన్ చేయాల్సింది ఉండగా 97 కిలో మీటర్ల వరకు అంతర్గత పైప్‌లైన్‌ను వేశామన్నారు. బాసరలో భక్తుల సౌకర్యార్థం 3లక్షల లీటర్ల సంప్ కోసం ప్రతిపాధనలను పంపామన్నారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలంబరిది, జేసీ శివలింగయ్య, ఎస్సారెస్పీ అధికారి శంకర్, ప్రత్యేకాధికారి మనోహర్, మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఎయంసి చైర్మన్‌లు దేవేంధర్ రెడ్డి, రాజ్ మహ్మద్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ రాం కిషన్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ హరీష్‌రావు, సీఎఫ్‌వో శర్వానంద్, డీఎ ఫ్‌వో దామోదర్ రెడ్డి, డీఆర్డీవో వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

'రైతులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి'

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వం రైతు లను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని, రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగితే అధికారులు, బ్రోకర్లు కలిసి వారిని మోసం చేస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్ర భాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దీనిపై కలెక్టర్ దృష్టి సారించాలన్నారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లడారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రైతులు నేరుగా వెళ్తే రుణాలను ఇవ్వడం లేదని దీంతో వారు బ్రోకర్లను ఆశ్రయించడం వల్ల వారు బ్యాంకు అధికారులు కలిసి కమీషన్లు దండుకొని రుణాలు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. సీబీఐతో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల తరపున పోరాటాలు నిర్వ హిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అరుణ్‌కుమార్, రాములు, దీపక్, షేక్‌పాషా తదితరులున్నారు.

సాగుకు సహకారం.!

● కొలాం గిరిజనులకు పది ఎడ్ల జతల అందజేత

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)



ఎడ్లతో గిరిజన రైతులు

తరతరాలుగా పోడు భూములపై ఆధారపడి సాంప్రదాయ సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసీ కొలాం గిరిజనులకు కాడెద్దుల కొరత తీవ్రంగా వేధిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లోని లెండిగూడ, ముత్యంపేట్, పాటగూడ, మార్కగూడ, గొడ్డిగూడ, కొలాంగూడ, చిలాటేగూడ గ్రామాలలో పది మంది గిరిజనులకు ఎడ్ల జతలను అందజేసి సాగుకు సహకారం అందిస్తుంది. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం అంకుష్ గోశాల నుంచి తీసుకు వచ్చిన ఎడ్ల జతలను రైతులకు అందజేసి ఉదారతను చాటుకుం టున్నారు. గిరిజన గూడెల్లో ఒకరిద్దరు మోతుబోరు రైతులకు కాడెద్దులు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు అద్దె అరకతోనే సాగు చేయాల్సి వస్తుంది. సకాలంలో అరకలు దొరకక పంటల సాగు ఆలస్యమవుతుంది. అలాగే అదును దాటి పోవడంతో దిగుబడులు రావడం లేదు. ఖరీఫ్ పనులు ఊపందుకోవడంతో అంతట ఒకే సారి కాడెద్దులకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది. పక్షం రోజులు కూలీ చేస్తేనే ఒక రోజు కాడెద్దుల అరక అద్దెకు వస్తుంది.డిమాండ్‌ను బట్టి రూ.2వేల నుంచి రూ.3వేల వరకు అద్దె డబ్బులు చెల్లించాల్సి రావడంతో కొన్ని గిరిజన కుటుంబాలు కాడెద్దులుగా మారి సాగు పనులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయ భూములున్న ఎడ్లు లేని కడు పేద గిరిజన రైతులను గుర్తించి 10 ఎద్దుల జతలను అందజేశారు. దీంతో అద్దె అరకతో వ్యవసాయం చేసే ఈ గిరిజన రైతులు ఆనందంతో ఇప్పుడు సొంతగా వ్యవసాయం చేసుకుంటున్నారు. చేతులో ఎద్దుల అరక ఉండడంతో సాగు పనులు కలిసి వస్తున్నాయి. ట్రాక్టర్, కూలీల ఖర్చు కూడా భారీగా తగ్గి పోతుందని గిరిజన రైతులు చెబుతున్నారు.



సమయానికి ఎడ్లు దొరికేవి కావు

- కొడప మారుతి, కొలాంగూడ, ఇంద్రవెల్లి మండలం

అద్దె ఎడ్లు దొరికినా అదునుకు దొరికేవి కావు. సమయానికి విత్తనాలు వేయడానికి, కలుపు గడ్డిని తీయడానికి వీలు పడక పంట దెబ్బతినేది. ఇప్పుడు సొంత ఎడ్లతో ఆ బాధలు లేకుండా పోయాయి. అలాగే ట్రాక్టర్, కూలీల ఖర్చు కూడా తగ్గి పోతుంది. ఎడ్లు అందుబాటులో ఉండడంతో మరింత సాగు చేస్తాం.

కొడుకు కూలీ పని చేస్తేనే సాగు పనులు జరిగేవి

- కుమ్రరాజు బాయి, కొలాంగూడ, ఇంద్రవెల్లి మండలం

ఇంత కాలం ఎడ్లులేక పోవడంతో సాగుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. కొడుకు రాము కూలీ పని చేసి వచ్చిన డబ్బులతోనే ఎడ్లను అద్దెకు తెచ్చుకొని సాగు పనులు చేసుకునే వాళ్లం. ఒక్క రోజులో పని పూర్తికాక పోతే కుటుంబ సభ్యులతో కలిసి అరక పనులు చేసే వాళ్లం. కష్టమైన సాగు చేయడం తప్పక పోయేది. ఇప్పుడు సకాలంలో పంటలు వేయడంతో పాటు కలుపు తీసే అవకాశం ఉండడంతో ధైర్యంగా సాగు చేస్తున్నాం.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన నిర్మల్‌లో ఐబీలో విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, బీడీ కార్మికులకు పెద్ద ఎత్తున పెన్షన్లను మంజూరు చేసిన ఘనత కేవలం టీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. గర్భిణీ మహిళలకు రూ.12 వేలతో, ఆడపిల్ల జన్మిస్తే మరో రూ. 1000 అదనంగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళల ప్రసవాలు పెరుగుతున్నట్లు ఆయన వివరించారు. 2018 జనవరి 1న ఇంటి ఇంటికి నీటిని భగీరథ పథకం ద్వారా అందిస్తామన్నారు. మరుగుదొడ్డి నిర్మాణ పథకానికి గాను 4కోట్ల 68వేలు మంజూరయ్యాయని 3, 339 యూనిట్లు పూర్తయినట్లు వివరించారు. మరో 2625 యూనిట్లకు మొత్తం 7.15 కోట్లు ఈ పథకం కింద మంజూరైనట్లు ఆయన తెలిపారు. కడ్తాల్ నుంచి చించోలి వరకు రూ.50 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు ఏడాది లోగా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. రబీ సీజన్‌లో 1.10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పిండించి రికార్డుల సృష్టించారన్నారు. రైతులు పండించిన ధాన్యానికి 165 కోట్లు చెల్లించామన్నారు. క్వింటాల్‌కు 5కిలోల తరగుకు ప్రభుత్వంతో నష్ట పరిహారమిస్తుందన్నారు. మేడిగడ్డ, సుందూరు, అన్నార, మిడ్ మానేరు ద్వారా వరద కాలువల్లో ఎల్‌యండీకి నీరు పంపింగ్ చేసి లిఫ్టల ద్వారా ఎస్‌ఆర్‌ఎస్పీకి నీరందించనున్నట్లు మంత్రి తెలిపారు.

10న ఎస్సారెస్పీకి పునరుజ్జీవ పథకం ప్రారంభం..

ఈ నెల 10న ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవనం పథకానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా వెయ్యి కోట్లతో ప్రాజెక్టు పరిధిలోని చివరి ఆయకట్టుకు నీరందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కాలువల ఆధునీకరణకు మరో వెయ్యి కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు జిల్లాకు చెందిన ప్రజలు, రైతులు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు..

కాంగ్రెస్, బీజేపీలు రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మంత్రి అల్లోల అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాబోయే రోజుల్లో 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయనున్నామన్నారు. విద్యుత్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి పనులపై 119 కేసులు వేసి అడ్డుకుంటు న్న చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. ప్రతి పక్ష పార్టీలు భూ అక్రమణలపై చేస్తున్న ఆరోపణలు నిజం కాదన్నారు. ధర్మాసాగర్ వద్ద పార్కు నిర్మాణం, భీమన్న గుట్ట వద్ద కలెక్టర్ సమీకృత కార్యాలయాల నిర్మాణం ప్రజాశ్రేయస్సు కోసమని ఉద్ఘాటించారు. వీటి నిర్మాణాలు ప్రజాభిప్రాయం మేరకు జరుగుతుందన్నారు. ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవని ఆయన స్పష్టం చేశారు. అంతిమ నిర్ణయం ప్రభుత్వానిదని తెలిపారు. జిల్లాకు సెషన్స్ కోర్టు మంజూరైందన్నారు. హరిత లక్ష్యం ఇప్పటి వరకు జిల్లాలో 29.90 లక్షలు పూర్తి చేశామన్నారు. డబుల్ బెడ్‌రూంల నిర్మాణం వేగవంతం కానుందన్నారు. నియోజకవర్గానికి 1400 ఇండ్లు మంజూరైనట్లు మంత్రి వివరించారు. 123జీవోను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందన్నారు. నూటికి నూరు శాతం పేద ప్రజల సంక్షేమ పథకాలు చేపడుతుంటే చూసి ఓర్వలేక పని గట్టుకొని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రతి పక్షాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్‌లు దేవేందర్‌రెడ్డి, రాజ్‌మహ్మద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి అల్లోల

బంగారు తెలంగాణ కోసం థర్డ్ పార్టీ బిజినెస్

● కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రామ్‌గోపాల్

నిర్మల్‌టౌన్: కార్మిక శాఖ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ కోసం థర్డ్ పార్టీ బిజినెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కె.రామ్‌గోపాల్ అన్నారు. కార్మిక శాఖ కార్యాలయంలో గురువారం న్యాయవాదులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలన్న ఉద్దేశ్యంతోనే నిర్మల్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామన్నారు. ఇందులో 30 మంది కార్మికులకంటే ఎక్కువ మంది పని చేసే ప్రతి సంస్థ లేదా ఫ్యాక్టరీలు సెల్ఫ్ డిక్లరేషన్ గానీ థర్డ్ పార్టీ ఆడిటింగ్ చేయించుకోవాలన్నారు. ఏడు సంవత్సరాల అనుభవం గల న్యాయవాదులు థర్డ్ పార్టీ ఆడిటర్స్‌గా కార్మిక కమిషనర్ హైదారాబాద్ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం గురించి న్యాయవాదులకు సందేహాలను నివృత్తి చేశారు. దీనికి న్యాయవాదులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ శాఖ అధికారులు ముత్యంరెడ్డి, కిషోర్ నాయక్, లింగన్న, వివిరావు, మహేంధర్, రత్నంలున్నారు.



మాట్లాడుతున్న రామ్‌గోపాల్

ఆరెకటికే సూర్యవంశ కులస్తుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

ఖానాపూర్: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆరె కటికె సూర్యవంశ కులస్తులను ఆదుకోవాలని కోరుతూ ఖానాపూర్ మండలానికి చెందిన ఆకుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో మంత్రి జోగు రామన్నను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆరె కటికే పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గౌరికార్ రాజు మాట్లాడుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీరా రేఖానాయక్ సూచన మేరకు తాము మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించామని వారు తెలిపారు. బీసీ సంక్షేమ నిధి నుండి తమ కులస్తులకు రు ణాలు అందజేయాలని మంత్రిని కోరామన్నా రు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎంబీసీ ద్వారా కులస్తులకు రుణాలు అందేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారని గౌరికార్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఆరెకటికె సూర్యవంశ కుల సంఘం నాయకులు కుంబార్‌కార్ నాగరాజు, బాలేకార్ నర్సజీ, వానకార్ రవీందర్, చేదరి, బాలేకార్ రాజు, రవి, కిషన్, మాజీ జెడ్పీటీసీ రామునాయక్, పలువురున్నారు.



మంత్రి జోగు రామన్నకు సన్మానిస్తున్న దృశ్యం

పార్టీ పటిష్ఠతకు పకడ్బందీగా వ్యవహరించాలి

● బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

భైంసా: ముథోల్ నియోజకవర్గ పరిధిలో పార్టీ పటిష్ఠతకు బూత్ స్థాయి కమిటీ ప్రతినిధులు పకడ్బందీగా వ్యవహరించాలని బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు పి.రమాదేవిలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని మార్వాడి భవన్‌లో జరిగిన ముథోల్ నియోజకవర్గ బీజేపీ బూత్ కమిటీ స్థాయి ప్రతినిధుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బూత్ కమిటీ ప్రతినిధులు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు గాను ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అన్ని వేళలా బూత్ పరిధిలోని ప్రజానికానికి అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ పార్టీ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ఇదే క్రమంలో తెలంగాణ సర్కార్ రాష్ట్ర వైఫల్యాలను, అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, హామీలకే పరిమితం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ వారిని పార్టీ వైపు ఆకర్షితులయ్యేలా కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన సంస్కరణలు, సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలన్నారు. తద్వారా వా రందరు పార్టీలో చేరేలా చైతన్యపరచాలన్నారు. బూత్ స్థాయి కమిటీల పని తీరుపైనే పార్టీ భవితవ్యం ఆధారపడి ఉందన్న విషయాన్ని మరిచిపోరాదన్నారు. ప్రణాళికబద్ధమైన విధానాల ద్వారా పార్టీని అగ్రభాగాన నిలిపి రాబోయే ఎన్నికల్లో విజయ భేరి మోగించడమే లక్ష్యంగా బూత్ కమిటీలు ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో గోదావరి కృష్ణా జలాల రాష్ట్ర కన్వీనర్ రావుల రాంనాథ్, జిల్లా సంఘటనా కార్యదర్శి సుధాకర్‌తో పాటు ముథోల్ నియోజకవర్గ పరిధిలోని 9 మండలాల పరిధిలోని బూత్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

● ముథోల్ సీఐ రఘుపతి



మాట్లాడుతున్న సీఐ రఘుపతి

ముథోల్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముథోల్ సీఐ రఘుపతి అన్నారు. గురువారం ముథోల్‌లోని శివరంజని ఫంక్షన్‌హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మత్తు పదార్థాల నిషేదంపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి అమ్మ నాన్నల కలలను సాకారం చేయాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. నేటి యువత సామాజిక మాధ్య మాలలో కేవలం విషయ పరిజ్ఞానం కోసమే వినియోగించుకోవాలన్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. ప్ర శాంత్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకంతో కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అ వగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎస్ఐ శ్రీనివాస్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ వెంకటేష్, రబీంద్ర పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, డాక్టర్ ప్రశాంత్, మండల విద్యాధికారి మైసాజి, సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రద్ధ, గిర్వాణి, జాగృతి, గురుకుల కళాశాల, రబీంద్ర పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

7వ తేదీన బాసర ఆలయం మూసివేత

బాసర: బాసర సరస్వతీ ఆలయాన్ని 7వ తేదీన సోమవారం చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం ఒంటి గంటకే ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి, గురువారం ప్రకటనలో తెలిపారు. మరుసోటి రోజై మంగళవారం ఉదయం ఎప్పటిలాగే ఆలయం సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం ఆలయాన్ని తెరవనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 4.30 గంటలకు సాధారన రోజుల్లో మాదిరిగానే అమ్మవారికి అభిషేక పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు దీనిని గమనించగలరని ఆయన తెలిపారు.



నిట్టనిలువు కాలనీలు

● మంచిర్యాలలో పెరుగుతున్న అపార్ట్‌మెంట్ కల్చర్ ● సరికొత్త జీవన విధానంలో పట్టణవాసులు ● కలిసే పండుగలు, పబ్బాలు ● కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడు

మంచిర్యాల టౌన్ : ఇండ్ల పక్కన ఇండ్లు ఉంటే అది కాలనీ! మరి ఫ్లాట్ల మీద ఫ్లాట్లు ఉంటే అదే అపార్ట్‌మెంట్! అంటే ఒక్కో అపార్ట్‌మెంట్ ఒక్కో నిట్ట నిలువుకాలనీ అన్న మాట! మారుతున్న పరిస్థితుల్లో జిల్లాకేంద్రం మంచిర్యాల సహా వివిధ పట్టణాల్లో అపార్ట్‌మెంట్ కల్చర్ విస్తరిస్తున్నది. భూమి కొని ఇల్లు కట్టడం తలకు మించిన భారం కావడం, అందుబాటు ధరల్లోనే ఫ్లాట్లు లభిస్తుండడం, నలుగురితో కలిసిమెలిసి నివసించే అవకాశముండడం, 24గంటలూ రక్షణ ఉండడంతో ఈ నిలువు కాలనీలపై మోజు పెరుగుతున్నది. మామూలు కాలనీల్లో మాదిరిగానే ఇక్కడా వివిధ మతాలు, కులాలకు చెందిన వ్యక్తులు నివసిస్తున్నా, అక్కడ లేని ఐక్యత ఇక్కడ కనిపిస్తుంది. 'నా ఇల్లు', 'నాది' అనే అహంభావం దూరమై, 'మనం', 'మనది' అనే సామాజిక దృక్పథం అలవడుతుంది. అందరూ కలిసి పండుగలు, పబ్బాలు నిర్వహించుకోవడం వల్ల భిన్నత్వంలో ఏకత్వం సాధ్యమవుతున్నది.

పట్టణాల్లో అపార్ట్‌మెంట్‌కల్చర్ అంతకంతకూ విస్తరిస్తున్నది. జిల్లాకేంద్రం మంచిర్యాలలో మరింత వేగం పుంజుకున్నది. ఉద్యోగాలు, పిల్లల చదువుల కోసం పట్టణాల్లో స్థిరపడుతున్నవారి సంఖ్య రోజురోజుకూ హెచ్చుతున్నది. ప్రస్తుత పరిస్థితుల్లో సొంతంగా భూమి కొని ఇల్లు కట్టుకోవడం తలకు మించిన భారమే! ఈ క్రమంలో చాలా మంది దృష్టి అపార్ట్‌మెంట్లపై పడుతున్నది. అందుబాటు ధరల్లో ఫ్లాట్లు లభిస్తుండడం, నలుగురితో కలిసిమెలిసి నివసించే అవకాశముండడం, రక్షణ అధికం కావడంతో ఈ నిలువుకాలనీలపై మోజు పెరుగుతున్నది.



మంచిర్యాల జన్మభూమినగర్‌లో కలిసికట్టుగా బోనాల ర్యాలీలో పాల్గొన్న అపార్ట్‌మెంట్‌వాసులు(ఫైల్)

మంచిర్యాలతోపాటు నస్పూర్, మందమర్రి, బెల్లంపల్లి పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు ఎక్కువగా వెలుస్తున్నాయి. ఆయాచోట్ల 150 వరకు అపార్ట్‌మెంట్లున్నాయి. రక్షణపరంగా ఉన్న అనుకూలత దృష్ట్యా ఈ నిలువు కాలనీల్లో నివసించేందుకు ఉద్యోగులు, వ్యాపారులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. కుల,మతాలకతీతంగా పండుగలు, నిర్వహించుకుంటూ 'సమైక్య' జీవన సౌందర్యానికి నిదర్శనంగా నిలుస్తున్నారు.



మూకుమ్మడి కుంకుమ పూజల్లో పాల్గొన్న మంచిర్యాల జీహెచ్‌ఆర్ టవర్‌లోని మహిళలు(ఫైల్)

● ఆర్థికంగా మేలు

జిల్లాకేంద్రంతో పాటు వివిధ పట్టణాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటాయి. ఈ నేపథ్యంలో సొంతంగా భూమి కొని ఇల్లు కట్టుకోవడం తలకు మించిన భారమవుతున్నది. రెండు పడక గదుల ఇల్లు నిర్మించుకోవాలంటే కనీసం 200 చదరపు గజాల స్థలం అవసరమవుతుంది. వ్యాపారకేంద్రమైన మంచిర్యాలలాంటి పట్టణాల్లో ఒక్కో చదరపు గజం రూ. 15వేల నుంచి 40 వేలు పలుకుతున్నది. ఈ లెక్కన స్థలానికే రూ. 25 లక్షల నుంచి రూ.45 లక్షల దాకా వెచ్చించాల్సి వస్తుంది. ఇల్లు నిర్మించాలంటే మరో రూ.30 లక్షలు కావాల్సిందే! అంటే ఎంతలేదన్నా రూ.55 లక్షల నుంచి 75 లక్షలు ఖర్చుపెట్టక తప్పదు. అదే రూ. 30 లక్షల దాకా పెడితే జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ, కాలేజ్‌రోడ్, నస్పూర్, రెడ్డి కాలనీ లాంటి ప్రాంతాల్లో మంచి ఫ్లాట్ లభిస్తుంది. అందువల్లే చాలా మంది అపార్టుమెంట్లవైపు మొగ్గుచూపుతున్నారు.

● సమష్టి నిర్వహణ..

అపార్ట్‌మెంట్లలో నివసించడం వల్ల 'నా ఇల్లు', 'నాది' అనే అహంభావం దూరమై, 'మనం', 'మనది' అనే సామాజిక దృక్పథం అలవడుతుంది. సొంత ఇండ్లతో పోల్చి చూసినప్పుడు అపార్ట్‌మెంట్ నిర్వహణ బాధ్యతను అందులో నివసిస్తున్నవారంతా సమష్టిగా పంచుకోవాల్సి ఉంటుంది. సుమారు 20 నుంచి 30కుటుంబాలు చెట్ల పెంపకం, బోర్ మరమ్మతులు, నీటి ట్యాంకులను శుభ్రపరచడం, చెత్త నిర్వహణ లాంటి పనుల్లో భాగస్వాములు కావాల్సిందే! అపార్టుమెంట్ అంతటికీ ఒక వాచ్‌మన్‌ను నియమించడంద్వారా అన్ని ఫ్లాట్లకు రాత్రి పూట రక్షణ ఉంటుంది. ప్రధాన ద్వారంవద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే అపార్టుమెంట్ అంతా రక్షణ వలయంలోకి వెళ్లిపోతుంది.

● ఒకరికొకరు..

అపార్ట్‌మెంట్ కల్చర్ కుల, మతాలకతీతంగా ఉంటుంది. వివిధ కులాలు, మతాలకు చెందిన కుటుంబాలు ఒకే అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్లు కొనుగోలుచేయడమే ఇందుకు కారణం. అంటే ఒక్కో అపార్ట్‌మెంట్ ఒక్కో మినీ కాలనీని తలపిస్తుందన్నమాట! ఒకే అపార్ట్‌మెంట్‌లో ఉండడ వల్ల ఆయా కుటుంబాల నడుమ సంబంధాలు మెరుగుపడుతున్నాయి. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటున్నారు. పురుషులు వ్యాపారం, ఉద్యోగరీత్యా రోజుల తరబడి ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు కూడా ఆ కుటుంబంలోని మహిళలు, పిల్లలు ఎలాంటి భయంలేకుండా ఉండగలుగుతున్నారు. ఏదైనా అత్యవసరమైతే పక్క ఫ్లాట్‌లోని వారు సహాయపడడం పరిపాటిగా మారింది. వాచ్‌మన్ నిరంతరం గస్తీ తిరుగుతాడు దొంగల భయమూ ఉండదు. చుట్టూ మనుషులు ఉండడంతో పిల్లలు, పెద్దల్లో ఒంటరితనం దరిచేరదు.

● ప్రత్యేక దినాల్లో పండుగ వాతావరణం..

ప్రత్యేక దినాల్లో అపార్ట్‌మెంట్‌లో పండుగ వాతావరణం నెలకొంటుంది. ఎవరి పుట్టినరోజు, పెళ్లిరోజైనా అందరితో కలిసి వేడుకలు జరుపుకుంటున్నారు. వారాంతపుసెలవుల్లో కూడా సందడి కనిపిస్తుంది. ముఖ్యంగా పండుగలప్పుడు ఆ సరదానే వేరు. గణేశ్, దుర్గా నవరాత్రులు, బతుకమ్మ, దీపావళి వేడుకలను అందరూ కలిసి జరుపుకుంటుండడం విశేషం. ఆయా ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారు. పట్టణంలోని వివిధ కాలనీలతో పోలిస్తే బతుకమ్మ, పోచమ్మ బోనాలు అపార్ట్‌మెంట్లలోని కనులపండువగా జరుగుతున్నాయి.



హోళీ ఆడుతున్న మంచిర్యాల ఏషియన్ టవర్‌వాసులు(ఫైల్)

ఎప్పుడూ సందడే



- పూరేళ్ల పోచమల్లు, హైటెక్‌సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, మంచిర్యాల

సొంత ఇండ్లతో పోల్చి చూసినప్పుడు అపార్ట్‌మెంట్లలో సందడి ఎక్కువగా ఉంటుంది. పండుగలప్పుడు ఆ వాతావరణమే వేరు. అంతా కలిసి ఒకే కుటుంబంలా పండుగలు, పబ్బాలు జరుపుకుంటాం. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటాం. పది మందిలో ఉండడం వల్ల ఎప్పుడూ ఒంటరితనం దరిచేరదు. అత్యవసర సమయాల్లో కుటుంబసభ్యులు లేకపోయినా నిశ్చింతగా ఉండవచ్చు.

ఐకమత్యం ఉంటుంది



- సత్యపాల్‌రెడ్డి, జీహెచ్‌ఆర్ టవర్స్, మంచిర్యాల

అపార్ట్‌మెంట్లలో నివసించే వారి నడుమ ఐకమత్యం ఉంటుంది. మహిళల్లో సైతం ఒంటరితనం ఉండదు. కలిసికట్టుగా స్వచ్ఛభారత్ నిర్వహించుకోవడం, మొక్కలు పెంచడం వల్ల ఎంతో ఆనందం కలుగుతుంది. ఇక్కడి వాతావరణం ఎప్పుడూ ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇటీవల మూకుమ్మడిగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించాం. ఆ సమయంలో ఆపార్ట్‌మెంట్‌లోని వారంతా ఒకేకుటుంబ సభ్యుల్లా కలసిమెలసి గడపడం మరచిపోలేని అనుభూతి.

ఒంటరి భావన రాదు



- చిలువేరు విజయ, ఏషియన్ టవర్స్, మంచిర్యాల

అపార్ట్‌మెంట్లలో మహిళలకు ఎప్పుడూ ఒంటరి భావన రానేరాదు. తీరిక సమయాల్లో అందరం కలిసి కబుర్లు చెప్పుకోవడం సరదాగా ఉంటుంది. బతుకమ్మ, దీపావళి పండుగలను అపార్ట్‌మెంట్‌లోని వారందరూ ఒకే చోట కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషాన్నిస్తుంది. ఆపద సమయాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటారు. వివిధ కుల, మతాలకు చెందిన వారమైనప్పటికీ అందరూ ఒకటే అనే భావన కలుగుతుంది.

పిల్లల్లో ఐకమత్యం పెంపొందుతుంది



- పూరేళ్ల సుజాత, హైటెక్ సిటీ, మంచిర్యాల

అపార్ట్‌మెంట్లలో నివసించడం వల్ల ఇక్కడి పిల్లల్లో ఐకమత్యం పెంపొందుతుంది. పోటీతత్వం నెలకొంటుంది. స్కూల్ సమయం తర్వాత ఆరోగ్యకర వాతావరణంలో ఉండే అవకాశం ఉంటుంది. మంచి క్రీడలు ఆడుతారు. క్రమశిక్షణ అలవడుతుంది. హోంవర్క్ విషయంలో గ్రూపు డిస్కషన్‌కు అవకాశముంటుంది. ముఖ్యంగా తోటివారితో ఎలా మెలగాలోవారు నేర్చుకుంటారు.

ఏదీ 'చెత్త'శుద్ధి?




తాండూర్ పంచాయతీ కార్యాలయంలో నిరుపయోగంగా రిక్షాలు

తాండూర్ : స్వచ్ఛభారత్ కింద గ్రామాల్లో చెత్త తొలగింపు కోసం ప్రభుత్వం ఇచ్చిన రిక్షాలను పంచాయతీ సిబ్బంది వినియోగించడం లేదు. సర్పంచులు కూడా పట్టించుకోకపోవడంతో ఎక్కడికక్కడ మూలపడుతున్నాయి.

తాండూర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీల పరిధిలో చెత్త తొలగింపు కోసం అధికారులు 33 రిక్షాలను పంపిణీ చేశారు. ఇందుకోసం ఒక్కో రిక్షాకు రూ.16వేల చొప్పున 5,28,000 ఖర్చుచేశారు. వాటి నిర్వహణను పంచాయతీలకు అప్పగించి చేతులు దులుపుకున్నారు. రిక్షాలు వచ్చినా పారిశుధ్య సిబ్బందిని నియమించకపోవడంతో ఎక్కడ కూడా వినియోగంలోకి రాలేదు. పంచాయతీ కార్యాలయాల్లోనో, సర్పంచ్ ఇళ్ల ముందరో, అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పుపట్టిపోతున్నాయి. ఇక గ్రామాల్లో చెత్త తొలగించేవారు లేక పారిశుధ్యం అటకెక్కింది. దీంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సిబ్బందిని నియమించి రిక్షాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.



కాసిపేటలో సర్పంచ్ ఇంటి ముందు నిరుపయోగంగా ఉన్న రిక్షా



కొత్తపల్లి పంచాయతీ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న రిక్షాలు



పచ్చదనంతో నిండిన సాలేగూడ గ్రామం

ఆకుపచ్చని పల్లె!

ఆదర్శ గ్రామంగా సాలేగూడ

ఉట్నూర్ : పూరి గుడిసె అయినా, అద్దాల మేడ అయినా ఇంటి చుట్టూ పచ్చని చెట్లు ఉంటేనే అందం. ఆనందం. ఆరోగ్యం. అలాగాక ఇంటింటా మొక్కలు, చెట్లతో ఊరంతా పచ్చదనం పరుచుకుంటే ఆ సోయగాన్ని మాటల్లో వర్ణించలేం. అలాంటి ఊరే ఒకటున్నది. అదే సాలేగూడ. ఆ ఆకుపచ్చని పల్లె కథే ఇది!

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఉమ్రి పంచాయతీ పరిధిలోని సాలేగూడ ఆకుపచ్చని పల్లెగా పేరుగాంచింది. కేవలం 80 కుటుంబాలు నివసిస్తున్న సాలేగూడలో 95శాతం మంది కొలాం గిరిజనులే. సామాజికంగా వెనుకబడిన వర్గాలే అయినప్పటికీ ఊరిని తీర్చిదిద్దుకోవడంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

● ఆది నుంచీ పచ్చదనమే!

తెలంగాణ రాష్ట్రం వచ్చి, హరితహారం కార్యక్రమం ప్రారంభించాకగానీ చాలామందికి మొక్కల పెంపకంపై స్పృహ రాలేదు. కానీ సాలేగూడ గిరిజనులకు మొదటి నుంచీ మొక్కల పెంపకంపై శ్రద్ధ ఎక్కువ. ఇళ్ల చుట్టూ, రోడ్ల పక్కన, చేను చేలల్లో మొక్కలు నాటి పెంచడం వీరికి తరతరాలుగా వస్తున్నది. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమం వీరికి మరింత ఊతమిచ్చినట్లయింది. అధికారులే స్వయంగా మొక్కలు అందిస్తుండడంతో ఖాళీ స్థలం ఎక్కడ కనిపిస్తే అక్కడ నాటి, పెంచి పెద్దచేస్తున్నారు. మొత్తం మీద సాలేగూడాన్ని ఆకుపచ్చని పల్లెగా తీర్చిదిద్దారు.

● అందరు శాకాహారులే

సాధారణంగా అడవిలో పుట్టి అడవిలో పెరిగే గిరిజనులు ఎక్కువగా మాంసాహారం భుజిస్తారు. కానీ ఇక్కడి కొలాం గిరిజనులు పూర్తిగా శాకాహారులు. ఇది వింతల్లోకెల్లా వింత అనడంలో అతిశయోక్తి లేదు. వీరు ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక చింతనలో గడుపుతుంటారు. పూలాజీ బాబా ధ్యానమందిరాన్ని ఏర్పాటు చేసుకొని నియమనిష్టలతో జీవనం కొనసాగిస్తున్నారు.

● తరలివచ్చిన ముఖ్యమంత్రులు

1986లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఈ గ్రామాన్ని సందర్శించి, కొలాం గిరిజనుడు టెకాం బాపురావు చెక్కిన శిల్పాలను పరిశీలించారు. కొండకోనల్లో జీవనం సాగిస్తున్న గిరిజనుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తామని ప్రకటించారు. సెమీ పర్మినెంట్ గృహాలకు శంకుస్థాపన చేశారు. మరో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రతిపక్ష నేత హోదాలో 2012 లో సాలేగూడను సందర్శించి, ఇక్కడి నుంచే 'మీకోసం' పాదయాత్ర ప్రారంభించారు.



చుట్టూ మొక్కలతో అయ్యూబాయి గృహం



పచ్చదనంతో నిండిన రాము ఇల్లు

చెట్లతోనే వర్షాలు : ఆత్రం పోత, రైతు, సాలేగూడ


చెట్లు ఎక్కువగా ఉంటేనే వర్షాలు కురుస్తాయని మా తాతముత్తాతలు చెప్పేవారు. ప్రస్తుతం అడవులు అంతరించి పోవడం వల్ల వర్షాలు తగ్గుముఖం పట్టాయి. అందుకే మా వంతుగా మేము వేలాది మొక్కలు నాటి పెంచుతున్నాం.

పచ్చదనం అంటే ప్రాణం : అయ్యూబాయి, సాలేగూడ

మాకు పచ్చదనమంటే ప్రాణం. గ్రామస్థులంతా మొక్కలు నాటి, పెంచి పెద్దచేస్తారు. ఏ ఇంట చూసినా పచ్చదనం కనిపిస్తుంది. ఏమాత్రం తీరిక సమయం దొరికినా ఇంటిల్లిపాదీ మొక్కల మధ్య కలుపుతీస్తాం. ఇది మాకెంతో సంతోషాన్నిస్తుంది.

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు



హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.



"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు వేయండి



బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsory Convertible Preference Shares (CCPS)
c) Compulsory Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
